నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

చర్చ తెలంగాణ దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ **99666 41155**



తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 11

ఆదివారం, అక్టోబర్ 05, 2025 , పేజీలు - 12 వెల: 2/-


# మరోమారు హైడ్రా దూకుడు

## కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత


## హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా

## దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి





**హైదరాబాద్,అక్టోబర్4:** భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. మిగతా2లో...




# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా




# బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

## పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు


## ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ

**పాట్నా, అక్టోబర్ 04:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్‌ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో మిగతా2లో...

# ఆర్టీసికి దసరా బొనాంజా

2లో

- 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి



# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

- మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్4:** ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో మిగతా2లో...

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

## శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం

## కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ

## బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్







**న్యూఢిల్లీ, అక్టోబర్ 04:** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా మిగతా2లో...

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

- ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి
- లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక
- పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన



**హైదరాబాద్,అక్టోబర్4:** బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన మిగతా2లో...




# కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్,అక్టోబర్4:** డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ మిగతా2లో...

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

## రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు

## భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**నల్లగొండ, అక్టోబర్ 04:** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి మిగతా2లో...

# బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు

## సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 04:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝూ తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

**రాయ్‌పూర్,మన జనప్రగతి అక్టోబర్ 04:** కేంద్రం ప్రభుత్వ ఒత్తిడి నేపథ్యంలో ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపదని, వాళ్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాల్సిందేనని వ్యాఖ్యానించారు.లొంగిపోయేందుకు మావోయిస్టులు ముందుకు వస్తే తాము స్వాగతిస్తామని హోంమంత్రి అన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని, పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి.. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని చెప్పారు.తమతో చర్చలు జరపాలని మావోయిస్టులు ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని హోంమంత్రి వ్యాఖ్యానించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతాదళాలు తగిన సమాధానం ఇస్తాయని ఆయన హెచ్చరించారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది.ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

## ఆర్టీసికి దసరా బొనాంజా

**● 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్4:** బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీకి రూ.110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, కొందరు ప్రైవేటు వాహనాలనూ ఆశ్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుగు ప్రయాణానికి సంబంధించి ఈనెల 5, 6వ తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని సంస్థ నిర్ణయించింది.




## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

## ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్‌ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷-లోర్లు మాత్రమే వేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంలో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది.

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

(మొదటి పేజీ తరువాయి)

అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం

# దసరా ఉత్సవాలకు విశేష స్పందన

**- లోపాలను సమీక్షించుకుని సింగరేణి డే ఘనంగా నిర్వహించాలి**

**- ఎస్ ఓ టు జిఎం బి శ్రీనివాసాచారికి వినతిపత్రం అందజేసిన కర్నే**



**చర్చ, మణుగూరు:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింధని, ఇతర ప్రాంతాల నుండి కూడా జనాలు అధిక సంఖ్యలో తరలి వచ్చారని, అదే సందర్భంలో లోపాలను సమీక్షించుకుని రానున్న సింగరేణి డే వేడుకలను ఘనంగా నిర్వహించాలనీ సామాజిక సేవకులు కర్నె బాబురావు కోరారు. ఈ మేరకు శనివారం ఏరియా ఎస్ ఓ టు జిఎం బి. శ్రీనివాసాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు ఈ మధ్యకాలంలో కనీ విని ఎరగని రీతిలో ప్రజలతో స్టేడియం కిక్కిరిసిపోయిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో కొత్తగూడెంకు చెందిన సీతాప్రసాద్ బృందం సాంప్రదాయ నృత్య ప్రదర్శన హైలైట్‌గా నిలిచిందన్నారు. జబర్దస్త్ టీం లీడర్ శాంతి కుమార్ కూడా అన్నీ తానై కార్యక్రమాలను నడిపించినట్లు చెప్పారు. బహుమతుల ప్రదానంలో ప్రోటోకాల్ పాటించి కార్మిక సంఘాల సవక్షంలో నే స్టేడియంలోనే స్టేజీపైనే ఇస్తే బాగుండేదిని, సరిపడా కుర్చీలు లేక అనేక మంది నిలబడి ఇబ్బంది పడ్డారని, వృద్ధులు, చంటి పిల్లల తల్లులు కూడా ఇబ్బంది పడ్డారన్నారు. ఈ విషయంపై అధికారులు కార్మిక సంఘాల నాయకులతో సమీక్షించి డిసెంబర్ 23వ తేదీన భద్రాది స్టేడియంలో నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల్లో పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# చేతిపంపునకు మరమ్మత్తులు చేసేదెవరు?



**చర్చ, వైరా:** ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత ఉన్న ప్రదేశాల్లో చేతిపంపులు ఏర్పాటు చేశాయి. వీటి ద్వారా ప్రజలకు కొంతవరకు నీటి సమస్య తీరింది. అయితే ఈ చిత్రంలో కనిపిస్తున్న చేతిపంపు వైరా మండలంలోని పాలడుగు గ్రామంలో 9వ వార్డులో ఆ వార్డు మాజీ మెంబర్ మోదుగు మురళి ఇంటి దగ్గర ఏర్పాటుచేసినది. గతంలో ఎంతోమంది దాహార్తి తీర్చిన ఈ చేతిపంపు నిరుపయోగంగా మారి 8 నెలలు అవుతుందని స్థానికులు చెబుతున్నారు. వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. కొన్ని సంవత్సరాలుగా నీరు పుష్కలంగా లభిస్తుం డగా ఇంటింటికి తాగునీరు సరఫరా చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పైపులైన్ల లీకేజీ, తదితర సమస్యల కారణంగా నెలలో పలుమార్లు నీటి సమస్య ఉంటుందని, ఈ చేతిపంపును వినియోగంలోకి తీసుకొస్తే ఆ సమస్య కూడా ఉండదని ప్రజలు భావిస్తున్నారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచా యతీ కార్యదర్శి వేము కిరణ్ కుమార్‌ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

# సిపిఎం సానుభూతిపరులు సుంకర అన్నమ్మ మృతి

**-నివాళులర్పించిన సిపిఎం నాయకులు**





**చర్చ, వైరా:** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ వదిన, పార్టీ సానుభూతిపరురాలు సుంకర అన్నమ్మ (58) అనారోగ్యంతో మరణించారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శనివారం వైరా మండలం కొష్టాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క ృష?, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, బాజోజి రమణ, మాడపాటి మల్లికార్జునరావు, షేక్ మజీద్ తదితరులున్నారు.

# వాహనాల ట్యాక్స్ చెల్లించాలి

**- సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు చేస్తాం**

**- జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్**




**చర్చ:- కరీంనగర్ రాజన్న సిరిసిల్ల** జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు. ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ దివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు**



**చర్చ, మణుగూరు:** స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలాగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో, సహాయ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస రావు కోరారు. తహశీల్దార్ ఏ . నరేష్ తహశీల్దార్ నేతృత్వంలో శనివారం అఖిల పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన ఉల్లంఘనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడుతాయని స్పష్టం చేశారు. ప్రచారం, సమావేశాలు, ప్రభుత్వ ఆస్తుల వినియోగం, ఓటర్లను ప్రలోభపెట్టడం వంటి విషయాలలో అనుసరించవలసిన నియమాలు వివరించారు. నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఒట్ల లెక్కింపు తేదీలు, సమయాలు తెలియజేశారు. అన్ని పార్టీలు షెడ్యూల్ ప్రకారం వారి కార్యకలాపాలను నిర్వహించుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లు, వాటి స్థానాలు, ఓటర్ల సంఖ్య ఇతర లాజిస్టిక్ వివరాల గురించి తెలియజేశారు. అభ్యర్థులు, పార్టీలు అనుసరించవలసిన ఎన్నికల ఖర్చు పరిమితులు గురించి మార్గదర్శకం చేశారు. ఈ ఎన్నికలు స్వచ్ఛంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరగడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని, ప్రజాస్వామ్య ప్రక్రియను సుస్థిరంగా, విజయవంతంగా చేయడానికి కలిసి పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రిటర్నింగ్ ఆఫీసర్ స్వర్ణ లత లేనినా, ఎంపిటిసి రిటర్నింగ్ ఆఫీసర్లు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- కార్యకర్తలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపు**





**చర్చ, వైరా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలు అందించారని, వాటి గురించి ప్రజలకు తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. జెడ్పిటిసి, ఎంపీపీ అభ్యర్థుల ఎంపికపై ముగ్గురు వ్యక్తుల పేర్లు పీసీసీ కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. పిసిసి ఇచ్చిన ఆదేశాలు మేరకు టికెట్లు కేటాయిస్తారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కట్లా రంగారావు, బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**







**చర్చ :- కరీంనగర్ :** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరు వరకు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలపై మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించాలని అన్నారు. పోలీస్, ఎక్సైజ్, డిఆర్డిఓ, మెప్మా, విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, తదితర శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మాదకద్రవ్య వ్యతిరేక సందేశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్య రహిత భారత్ గురించి యువతకు వివరించేలా డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించి మాదక ద్రవ్యాల అనర్థాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలని సూచించారు. సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని, ప్రతిజ్ఞను సూచించే ఆన్లైన్ క్యూఆర్ కోడ్ ను జనసందోహం ఉన్నచోటట్ల ప్రదర్శించాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, నాకార్డ్ విభాగం సిఐ పుల్లయ్య, డిసిపిఓ ఫర్వీన్, సిడిపిఓ సబిత, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఎస్సై పాషా, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్లు కేశవరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

# పత్తి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ.






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణా కార్యక్రమం సాఫ్ట్‌వేర్ టెక్నికల్ బృందం సహకారంతో నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమం పత్తి రైతులకు మరింత సులభతరమైన, పారదర్శకమైన డిజిటల్ విధానంలో కొనుగోలు సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు వి. పద్మావతి, సిపిఓ సంజీవరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ , వ్యవసాయ అధికారి బాబురావు తో కలిసి పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ, కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఒక సమగ్ర సమాచార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి అమ్మకాల వివరాలు, రోజువారీ మార్కెట్ ధరలు, పంట తూకం వివరాలు, చెల్లింపు సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరిగి, రైతులకు సమయానికి న్యాయమైన ధర అందేలా చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులు మధ్యవర్తుల దుర్వినియోగం నుండి రక్షించబడతారని, మార్కెట్ లావాదేవీలపై స్పష్టమైన సమాచారం అందుకోవచ్చని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ రైతుల చేతుల్లో సమాచార శక్తిని అందిస్తున్నదని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల పనితీరులో సమయపాలన సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా డిజిటల్ పద్ధతిలో జరగడం వలన నమ్మకం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు యాప్ వినియోగంపై ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చి, ఏ ఈ ఓ లు, ఎం ఈ ఓ లు, ఏ డి ఏ , మార్కెటింగ్ సిబ్బందికి దశలవారీగా యాప్ ఉపయోగించే విధానం వివరించారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏ ఈ ఓ లు), మండల వ్యవసాయా ధికారులు (ఎం ఈ ఓ లు), అసిస్టెంట్ డైరెక్టర్లు (ఏడిఏలు) మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని యాప్ యొక్క సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. పాల్గొన్న అధికారులు యాప్ పై తమ సందేహాలను వ్యక్తపరచగా, టెక్నికల్ బృందం వాటికి సమాధానాలు ఇచ్చారు.

# మరుగున పడ్డ ప్రజా మరుగుదొడ్లు,

**- ఎందుకు ప్రారంభించారు..ఎందుకు తాళం వేసారు**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం పట్టణ పరిధిలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు మరుగున పడిపోయాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు పబ్లిక్ ప్లేసులో మరుగుదొడ్లు నిర్మించాలని అనేక పోరాటాలు చేయగా గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట,హెడ్ ఆఫీస్ సంత వద్ద అదేవిధంగా బస్టాండ్ సెంటర్ లో నవభారత్ వారి ద్వారా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నేటి పాలకుల అసమర్థత వల్ల కొన్ని నెలలుగా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయని, అధికారులు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు.ప్రజల అవసరార్థం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించారు..ఇప్పుడు తీయకుండా ఎందుకు తాళలు వేశారని ప్రశ్నించారు.అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4(చర్చ):** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నిరుపేదలకు వరం, ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిగణపతి దేవాలయంలో అన్నదానం



**చర్చ ,భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం గ్రామంలోని శ్రీ లక్ష్మిగణపతి దేవాలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రులు ఘనంగా ముగిశాయి. ఈ పుణ్య సందర్భంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నారాయణసేవ (అన్నదానం) కార్యక్రమం శనివారం నిర్వహించారు. పది రోజుల పాటు అమ్మవారు ప్రతి రోజు భిన్న అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజున నిర్వహించిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఫణికుమార్, వంగ వెంకట్, లయన్ పితాని సత్యనారాయణ, వాళ్ళల రాజేశం, రామకృష్ణ, లయన్ పగడాల నాగేశ్, రఘు, శ్రీనివాస్ రెడ్డి, నరేంద్రబాబు, సాంబయ్య, రవీంద్ర, బోయిని రాజేశ్, సమ్మయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను అధిగమించి లక్ష్యాన్ని సాధించాను: ప్రమోద్

**- గ్రూప్1 విజేతను అభినందించిన సృజన సాహితీ సమైక్య**





**చర్చ, సత్తుపల్లి :**సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఢిల్లీలో జరిగిన ప్రమాదంలో కాలికి గాయమై కోలుకోవడానికి నాలుగేళ్ళు పట్టిందని, జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొంటూనే గ్రూప్%-%1 పరీక్షలు రాసి మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఎంపికైనట్లు గ్రూప్%-%1 విజేత ప్రమోద్ సాయి అన్నారు. గ్రూప్%-%1 అధికారిగా నియామకం పొందిన ప్రమోద్ సాయిని శనివారం సత్తుపల్లిలో సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ పోటీ పరీక్షలే కాదు, జీవితంలో ఎదురయ్యే పరీక్షలను తట్టుకొని నిలబడగలిగినపుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలం అన్నారు. తన లక్ష్య సాధన వెనుక తన తల్లి, ఉపాధ్యాయిని సుదర్శనమ్మ, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఉందని అన్నారు. సమైక్య నిర్వాహకులు మాట్లాడుతూ ప్రమోద్ సాయి సాధించిన విజయం నేటి తరానికి స్పూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రమోద్‌ను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. సృజన సాహితీ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గట్టైవాసు, జి.రామకృష్ణలతోపాటు నిర్వాహకులు మధుసూదనరాజు, పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహారావు, పసుపులేటి అవినాష్, సంతోష్, ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్న పల్లవి





**చర్చ, ఖమ్మం:**ఖమ్మం రూరల్ మండలం ఆరెంపులకు చెందిన యువతి తాళ్లూరి పల్లవి ఢిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోది చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో పల్లవికి ఈ అవార్డు దక్కింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్‌లో యువతలో స్కిల్ డెవలప్మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ.60 వేల కోట్లతో ప్రవేశపెట్టారు. దీనిలా బాగంగానే అత్యుత్తమ నైపుణ్యం కనపరిచిన పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. ఆర్టిపిషియల్ ఇంటలీజెన్స్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్‌గా ఎన్నికైన తాళ్లూరి పల్లవికి ప్రధాని చేతుల మీదుగా అవార్డును అందచేయడం పట్ల ఆమె తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు పల్లవిని అభినందించారు.

## కన్నులపండువగా కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు





**చర్చ, సత్తుపల్లి:**పట్టణ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ రాజీవ్ రోడ్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఊరేగింపు కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా భక్తుల కోలాటాలు, డప్పులు, పాటలు నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ ఆరంభంలో ఎంగిలి పూల బతుకమ్మ మరుసటిరోజు మొదలైన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అభిషేకాలు భక్తుల పూజలు, ప్రత్యేక అలంకరణలతోపాటు బతుకమ్మ ఆటలతో పాటలతో అత్యంత నిష్టతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని జిల్లాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు అవకాశాలు

**- అత్యాధునిక టెక్నాలజీతో నార్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం**

**- అంతర పంటల సాగుతో అదనపు లాభాలు**

**- ఆయిల్‌ఫామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనంలో వ్యవసాయ మంత్రి తుమ్మల**



**చర్చ, దమ్మపేట:**తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయని, ఆయిల్‌ఫామ్‌లో అంతర పంటల సాగుతో అదనపు లాభాలు పొందవచ్చునని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని లింగాలపల్లిలో శనివారం ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొనగా, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, జారే ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్క ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు బాటలు వేసినట్లు అయ్యిందన్నారు. తాను పనిచేసిన అన్ని ప్రభుత్వాల హయాంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు కృషి చేసినట్లు చెప్పారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓ.ఈ.ఆర్ ఆధారంగానే పామాయిల్ గెలల ధర నిర్ణయం జరుగుతుందని చెప్పారు. 15 వేల ఎకరాలు పైగా ఆయిల్ ఫామ్ సాగు ఉన్నచోట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తామన్నారు. నర్మేట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక టెక్నాలజీ తో నిర్మిస్తున్నామని, త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని మంత్రి చెప్పారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని, ముఖ్యంగా కోకో, జాజి, వక్క, అవకాడో వంటి పంటల సాగు చేయవచ్చునని సూచించారు. ప్రతి యేడాది లక్షన్నర కోట్ల రూపాయలు విలువ చేసే వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం అన్ని మండలాల్లో రైతు సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. పామాయిల్ గెలలు ధర టన్ను 25 వేలు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతు సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తుచేశారు. ఏడాదికి రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు ప్రణాళిక రూపొందిస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వ్యవసాయమే ఊపిరిగా బావించే మంత్రి తుమ్మలకు వ్యవసాయ శాఖ మంత్రి పదవి దక్కడం రైతులకు వరంవంటిదన్నారు. వరిసాగు స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం మంత్రి తుమ్మల కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మంత్రి తుమ్మలను రైతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ఆయిల్‌ఫామ్ రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## యూఎస్‌లో చంద్రశేఖర్ హత్య దారుణం

**- ఎంపీ వద్దిరాజు**




**చర్చ, ఖమ్మం:** హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ ఉన్నత చదువుల కోసం అమెరికాలోని డల్లాస్‌కు వెళ్లగా శనివారం తెల్లవారు జామున దుండగులు జరిపిన కాల్పుల్లో మృతి చెందడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత విద్యనభ్యసించి గొప్పగా స్థిరపడతాడనుకున్న తమ కుమారుడు ఇక లేడని తెలిసి చంద్రశేఖర్ తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన ఎవరూ తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి చంద్రశేఖర్ మృతికి సంతాపం తెలుపుతూ, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు రప్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ వద్దిరాజు కోరారు.

# మంత్రి సీతక్క జిల్లాలో అధ్వానంగా రహదారులు

**- మూడు నెలలుగా నిలిచిపోయిన ములుగు నుండి భద్రాచలంకు వెళ్లే ఆర్టీసీ బస్సులు**

**- పరిమితికి మించిన భారంతో ఇసుక లారీలు నడపడం వల్లే ఈ దుస్థితి అంటూ స్థానికుల ఆగ్రహం**





**ములుగు, అక్టోబర్ 4(చర్చ):**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయం అవ్వడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు. నిబంధనలకు విరుద్ధంగా లారీల్లో ఇసుక రవాణా చేయడం వల్లే ఈ గతి పట్టిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.మూడు నెలలుగా ఈ మార్గంలో బస్సులు నిలిచిపోయాయని, దీంతో భద్రాచలం వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీతక్కకు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు ఇటు భద్రాచలం, ములుగు స్థానికులు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరువు



**హైదరాబాద్, అక్టోబర్ 4(చర్చ):**ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరువైంది. సుమారు 294 మద్యం దుకాణాలకు కేవలం 8 దరఖాస్తులే రావడంతో అవాక్కయ్యారు అబ్కారీ శాఖ అధికారులు. తెలంగాణ రాష్ట్రంలో గత నెల 26వ తేదీ నుండి మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తులను ఆహ్వానించడం ప్రారంభించిన ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 294 మద్యం దుకాణాలు ఉండగా, కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి వరంగల్ జిల్లాలో 57 షాపులకు 3 దరఖాస్తులు హన్మకొండ జిల్లాలో 67 షాపులకు ఒకటి జనగామ జిల్లాలో 50 షాపులకు 2 మహబూబాబాద్ జిల్లాలో 61 షాపులకు 2 దరఖాస్తులు దాఖలు చేసిన వ్యాపారులు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 59 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.

# గాయపడిన సభ్యురాలిని అడవిలో వదిలేసిన మావోయిస్టులు

**- మావోయిస్టుల స్వార్థానికి నిదర్శనం: మద్దేడ్ పోలీసులుడ**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బందేపారా అడవిలో మావోయిస్టులు ఐఈడీ బాంబు ఏర్పాటు చేసే ప్రయత్నంలో పేలుడు సంభవించి, ఒక మావోయిస్టు సభ్యురాలు తీవ్రంగా గాయపడగా ఆమె ఆయుధాన్ని ఇతర సహచరులు తీసుకొని, ఆమెను అడవిలో వదిలి పారిపోయినట్లు మద్దేడ్ పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికుల సమాచారం ఆధారంగా, పోలీసులు గ్రామస్థుల సహకారంతో గాయపడిన మావోయిస్టును ప్రాథమిక చికిత్స అనంతరం బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా, ఆమెకు చికిత్స కొనసాగుతోందని వివరించారు. మావోయిస్టు గుజ్జా సోడీగా గుర్తించామని, గత ఆరేడు సంవత్సరాలుగా మద్దేడ్ ఏరియా కమిటీ (కన్నా బుచ్చన్న వర్గం)లో పార్టీ సభ్యురాలిగా చురుకుగా పనిచేస్తూ, సంస్థలో 12 బోర్ తుపాకీని కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ఒకవైపు మావోయిస్టు సంస్థ తమ సహచరులు సంస్థను విడిచిపెడితే వారిని హత్య చేస్తుండగా, మరోవైపు గాయపడిన, అనారోగ్యంతో ఉన్న సహచరులను అడవుల్లో వదిలేస్తోందన్నారు. మావోయిస్టు సంస్థలో మానవత్వం, సానుభూతి లేదని చెప్పారు. ఈ విషయంలో పెద్ద స్థాయి మావోయిస్టులు పరస్పరం గొడవపడి, దిగువ స్థాయి మావోయిస్టుల్లో విభేధాలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. మావోయిస్టులు, యువత హింసాత్మక మార్గాన్ని విడిచిపెట్టి ప్రజాక్షేత్రంలో చేరాలని, పోలీసులు అన్ని విధాల సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4(చర్చ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు. పొదెం వీరయ్య మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం కొత్తగూడెంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవరాల్లో కూడా శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ దరఖాస్తు స్వీకరణ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా, సోమవారం (06-10-2025) ఉదయం పినపాక నియోజకవర్గంలో, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గంలో ముగింపు సమావేశాలు మరియు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. సమావేశం ప్రారంభానికి ముందు దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ, 2 నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వేదికపై ఉన్న నాయకులు మాట్లాడి, అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు పాల్గొన్నారు.

# సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాలు

**- కాలనీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



**చర్చ, సత్తుపల్లి:** స్థానిక సత్తుపల్లి పట్టణంలోని పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాల నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచే అతిపెద్ద పండుగ బతుకమ్మ , విజయదశమి ( దసరా ) అని కాలనీవాసులు కాలనీలో కొలువైన పోచమ్మ తల్లి దేవాలయంలో కాలనీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు మా కాలనీ కుటుంబ సభ్యుల పై ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు , యూనియన్ ప్రతినిధులు , ఉద్యోగులు , కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.3600 కోట్ల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు



**హైదరాబాద్:** నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అలానే ప్రభుత్వ స్థలాలను అక్రమార్కుల పాలు కాకుండా సంరక్షిస్తుంది. ప్రభుత్వ స్థలాల్లో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని కూల్చి వేస్తోంది. సామాన్యులు, సెలబ్రిటీలు, పేదలు, ధనవంతులు అనే తేడా లేకుండా.. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాలు అని తెలిస్తే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వాటిని కూల్చి వేస్తోంది. ఈ క్రమంలో తాజాగా హైడ్రా అధికారులు కొండాపూర్‌లో కూల్చి వేతలు చేపట్టారు. 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చి వేశారు. ఆ వివరాలు. హైడ్రా అధికారులు హైదరాబాద్ , కొండాపూర్‌లో కూల్చి వేతలు మొదలు పెట్టారు. భారీ బందోబస్తు మధ్య.. శనివారం ఉదయం నుంచే నిర్మాణాల కూల్చి వేత మొదలు పెట్టారు. అయితే ఈ స్థలం మీద సుమారు రెండున్నర దశబ్దాలుగా అంటే పాతికేళ్ల నుంచి వివాదం నడుస్తోంది. తాజాగా ఇప్పుడు హైడ్రా అధికారులు ఇదే స్థలంలో ఉన్నబఅక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్నారు. మీడియాను అనుమతించకుండా.. పోలీసు బందోబస్తు మధ్యలో కూల్చి వేతలు చేట్టారు. శనివారం ఉదయం నుంచే ఈ కూల్చి వేతలు కొనసాగుతున్నాయి.కొండాపూర్ , సర్వే నెంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ మొత్తం భూమి 12 మంది రైతుల అధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ప్రభుత్వ ఆస్తిగా నిరూపణ అయ్యింది. ఈ స్థలం మొత్తం విలువ సుమారు రూ.3600 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈభూమిపై పాతికేళ్ల నుంచి వివాదం నడుస్తోంది. కొందరు ఈ స్థలాన్ని కబ్జా చేశారు. దీనిపై హైకోర్టుకు కూడా వెళ్లారు. తాజాగా కోర్టు తీర్పు నేపథ్యంలో హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. ఈ ప్రాంతంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని హైడ్రా అధికారులు ఖాళీ చేయించారు. ఈ స్థలం చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు రంగంలోకి దిగింది. కూల్చి వేతల విషయం తెలిసిన స్థానికులు ఇక్కడకు వచ్చి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 60 ఏళ్లుగా ఈ భూముల తమ ఆధీనంలో ఉన్నాయని రైతులు చెబుతున్నారు. హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్న స్థలానికి.. మీడియాను అనుమతింలేదు పోలీసులు. కూల్చ వేతలు కొనసాగుతున్న స్థలానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను అడ్డుకుంటున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పేట్ బషీరాబాద్ కేసు రిమాండ్‌కు విద్యార్థిని పెదనాన్న

**హైదరాబాద్, అక్టోబర్ 4:** నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిసున్నాడని (శుక్రవారం) ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది.'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# అన్ని స్థానాలను గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలి




**నల్లగొండ సిటీ, అక్టోబర్ 04 :** బీఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకుని పార్టీ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలోని కేబీఆర్ క్యాంప్ కార్యాలయంలో కనగల్ మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కనగల్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు, 9 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుని, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాన్ని సైతం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి అదే స్ఫూర్తితో పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన వారి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తల కోసం తాను ఎంతవరకైనా పోరాడడానికి సిద్ధమన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, పార్టీకి నమ్మకంగా పనిచేసే వ్యక్తులను, సాధ్యమైనంత వరకు యువకులను అభ్యర్థులుగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అందుకే ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని, తప్పని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాలతో ఎన్నికలు ప్రకటించినప్పటికీ, ఎన్నికలు వాయిదా పడాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలిపారు. అందుకే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మన జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులను గెలిపించుకున్నట్లయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇది పెద్ద మార్పు కాబోతదన్నారు. ఈ సమావేశంలో కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, సీనియర్ నాయకులు గోన రవీందర్‌రావు, మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు, మండల కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కదారి కృష్ణయ్య, హనుమంతు నాయక్, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రేణుక, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కమిటీల సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టెక్సాస్‌లో కాల్పుల కలకలం తెలుగు వ్యక్తి మృతి

**హైదరాబాద్:** అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో 27 ఏళ్ల ఓ తెలుగు యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌కు చెందిన పోలె చంద్రశేఖర్ డెంటల్ సర్జరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఆరు నెలల క్రితం మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైం చేస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మరణం గురించి తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డ మృతదేహాన్ని ఇండియాకు తీసుకు వచ్చేందుకు సాయం చేయాలని మృతుడి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రిచంద్రశేఖర్ మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఎల్బీ నగర్‌కు చెందిన విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. చంద్రశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. భౌతిక కాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు.

# కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాలతో పేదలకు నష్టం



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వందేళ్ల ముందు చూపుతో నగరం నలువైపులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించ తలపెట్టారని, ప్రస్తుత ప్రభుత్వం బుద్ధిమాంద్యంతో వాటిని పూర్తి చేయలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అప్పట్లో టిమ్స్‌లతో పాటు, నిమ్స్ రెండు వేల పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. గతంలో అనేక ప్రభుత్వాలు పని చేసినా నిజాం కాలంలో కట్టిన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రులే ఉన్నాయి.కేసీఆర్ పేదల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు చేరువ చేసేలా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ హెల్త్ సిటీ పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈరోజు ఎల్‌బీ నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు వెంట ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆస్పత్రుల నిర్మాణానికి నిధులు పూర్తి స్థాయిలో కేటాయించారని, దాదాపు పనులు పూర్తి చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు పోవడంతో ప్రారంభానికి నోచుకోలేదని హరీశ్‌రావు అన్నారు. సెల్లార్ తో కలుపుకొని ఆరు అంతస్తుల భవనం ఎల్బీ నగర్ టిమ్స్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. రెండేళ్లలో ఐదు అంతస్తులు మాత్రమే పూర్తి చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఈ ఆస్పత్రుల్లో ద్వారా ప్రజలకు సేవలు అంది ఉండేవి అన్నారు. ఎందుకు పనులు నిలుపు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.పది వేలు బెడ్స్ ఉండాలనిరాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీలో పది వేల బెడ్స్ ఉండాలని కేసీఆర్ చూశారని హరీశ్‌రావు చెప్పారు. 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఉండేలా ప్రణాళిక చేశారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో తమ ప్రభుత్వం మెడికల్ కాలేజీ మంజూరు చేస్తే, జీవో జారీ చేస్తే, దాన్ని ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. మహేశ్వరంలో మెడికల్ కాలేజీ లేకుండా చేశారని, కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, దాన్ని టిమ్స్ అల్వాల్ లో కలిపేశారన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ జంట జలాశయాలకు మరోసారి భారీగా వరద

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు ఎగువ నుంచి భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీకి వరద ఉధృతి పెరిగింది. మూసీ నది పరవళ్లు తొక్కుతోంది. ఉస్మాన్ సాగర్(గండిపేట్) 3 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 920 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్ సాగర్‌కు 100 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. హిమాయత్ సాగర్ 2 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 1,017 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే వరద భారీగా ఉన్న నేపథ్యంలో ఉస్మాన్ సాగర్ నుంచి 3 వేల క్యూసెక్కుల వరకు, హిమాయత్ సాగర్ నుంచి 2 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు జలమండలి అధికారులు పేర్కొన్నారు. అంటే మొత్తంగా మూసీలోకి శనివారం రాత్రి నాటికి 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలయ్యే అవకాశం ఉంది. మూసీకి వరద పెరగడంతో.. నది పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. లంగర్ హౌజ్, పురానాపూల్, చాదర్‌ఘాట్, అంబర్‌పేట్, చైతన్యపురితో పాటు తదితర ప్రాంతాల ప్రజలను హెచ్చరిస్తున్నారు.దసరా పండుగకు ముందు.. మూసీకి వరద పోటెత్తడంతో.. నదీ పరివాహక ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఎంజీబీఎస్‌ను కూడా వరద నీరు చుట్టుముట్టింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాదర్‌ఘాట్, అంబర్‌పేట వద్ద పలు ఇండ్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఈ ఘటనల నుంచి తేరుకోక ముందే మళ్లీ మూసీకి వరద పెరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# వీడిన బాలిక హత్య మిస్టరీ నిందితులుగా తేలిన మేనమామ, అత్త



**హైదరాబాద్:** మాదన్నపేట బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. మేనమామ, అత్త కలిసి ఏడేళ్ల బాలికను కిరాతకంగా హత్య చేసినట్లు నిర్ధారించారు. ఇంట్లో అల్లరి చేస్తుందన్న కోపంతో చేతులు, కాళ్లు కట్టేసి వాటర్ ట్యాంక్‌లో పడేసినట్లు పేర్కొన్నారు. నోటికి ప్లాస్టర్ వేసి ఊపిరాడకుండా చేసినట్లు చెప్పారు. బాలిక తల్లితో కొన్నాళ్లుగా ఆస్తి పంపకాల విషయంలో తగాదాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆస్తి పంపకాల విషయంలోని గొడవల కారణంగా హత్య చేసినట్లు స్పష్టం చేశారు.ఈ మేరకు సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6 బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. బాలిక ఆచూకీ కోసం సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులను పరిశీలించామని చెప్పారు. బయటి వాళ్లు కిడ్నాప్ చేసిన ఆనవాళ్లు ఎక్కడా కనిపించలేదని తెలిపారు. బాలిక మృతికి కుటుంబసభ్యులు కారణం కావొచ్చని భావించి అందరినీ విచారణ చేసినట్లు వివరించారు. విచారణలో భాగంగా ఏడేళ్ల బాలికను కిరాతకంగా మేనమామ సమీ అలీ, అత్త యాస్మిన్ బేగం హత్యచేసినట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవైంది. జిల్లాలోని 294 మద్యం దుకాణాలకు కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ పరిణామంతో అబ్కారీ శాఖ అధికారులు అవాక్కవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం షాపులకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్‌ను గత నెల 25న జారీ చేసింది. ఇక ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 59 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.వైన్‌షాపు టెండర్లకు సంబంధించి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనంతరం 23న డ్రా పద్ధతిన దుకాణాలను ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వైన్ షాపులకు రెండేళ్ల గడువు వచ్చే డిసెంబర్‌తో ముగియనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల ముందుగానే అంటే డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు షాపుల నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేసింది.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్



**నెల్లూరు, అక్టోబర్ 4:** జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్ధిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు.వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్ధిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ధి చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం వైసీపీకి మంత్రి సవాల్


**నంద్యాల, అక్టోబర్ 4:** బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమే సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు



అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు మంత్రి. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం %-% అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు కార్మికుల పక్షపాతి


**తిరుపతి:** నగరంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.435 కోట్ల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో కేవలం పదివేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కానీ.. కూటమి ప్రభుత్వం రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.గత జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు వాహనమిత్ర పథకం కోసం ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తోందని మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో పదివేలు ఇస్తూనే.. ఫైన్‌ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్‌పై ఏడాదికి రూ. 36 వేల భారం మోపిందని విమర్శించారు. అంతే కాకుండా..



ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లపై విపరీతంగా చలాన్లు రాసి వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు టాక్స్‌లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్డు టాక్సులు, గ్రీన్ టాక్సులు లేవని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.మరోవైపు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వద్ద 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి ఆటోల్లో ప్రయాణించారు. ఈ నేపథ్యంలో సి.ఎం రమేష్ నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం నుంచి బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వరకు ఆటో నడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో నాపై క్రిమినల్ కేసు అశోక్ గజపతిరాజు ఫైర్

**విజయనగరం , అక్టోబరు4:** గత జగన్ ప్రభుత్వం పై గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వానిది విధ్వంస పాలన అని విమర్శించారు. (శనివారం) పైడితల్లి అమ్మవారి పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు అశోక్ గజపతి రాజు.వైసీపీ ప్రభుత్వం దేవాలయాలను ధ్వంసం చేసి, భక్తుల మనోభావాలను



దెబ్బతీసిందని ఆక్షేపించారు. వంశపారంపర్య ధర్మకర్తగా తాను రామతీర్థం వెళ్తే తీవ్ర అవమానానికి గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని తాను ప్రశ్నిస్తే తనపై జగన్ హయాంలో అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. అప్పటి మంత్రుల అడుగులకు మడుగులు ఒత్తుతూ ఈవోలు పనిచేశారని విమర్శించారు. మాన్సాస్ సంస్థ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని ప్రశ్నిస్తే తనపై క్రిమినల్ కేసు పెట్టారని అశోక్ గజపతిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

**గుంటూరు జిల్లా, అక్టోబరు4 :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. ఆటో డ్రైవర్ ఒక కుటుంబాన్ని ఏ విధంగా సురక్షితంగా ఇంటికి చేరుస్తారో. అలాగే సీఎం చంద్రబాబు ఏపీని కూడా సురక్షితంగా ఉంచుతున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్, పలు కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు.వైసీపీ ప్రభుత్వంలో రూ.10 వేలు ఇచ్చారు కానీ రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలు ఆటో రిపేర్‌కి సరిపోయేవని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆర్టీవో అధికారులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏపీ బడ్జెట్‌లో రూ. 60 వేల కోట్లు సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం కేటాయిస్తోందని ఉద్ఘాటించారు. గుంటూరు నగరంలో బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయని.. ట్రాఫిక్ ఇబ్బందులు



రానున్న రోజుల్లో ఉండవని వెల్లడించారు. ఆటో డ్రైవర్లకి కొన్ని ప్రాంతాల్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇన్సూరెన్స్ కట్టాలని కోరారు. గత జగన్ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం మధ్య వ్యత్యాసం గుర్తించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు.చలానా రూపంలో వైసీపీ ప్రభుత్వం నడ్డి విరిచింది: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోసోదరులకు పండుగ వాతావరణం తీసుకువచ్చారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటోడ్రైవర్ల కష్టాలని చూసి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలు సమయంలోనే ఆటో కార్మికులను ఆదుకునే పథకం తెస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని.. అనుకున్న విధంగానే అమలు చేశారని నొక్కిచెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకి రూ.10వేలు ఇచ్చి చలానా రూపంలో నడ్డి విరిచిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రూ.15వేలు ఇచ్చిందని.... ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## యాగి చేయాలనేదే జగన్ ఆలోచన



**విశాఖపట్నం, అక్టోబర్ 4:** విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి నిర్వహణ మొదలుపెట్టలేమని చెప్పారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఇంటికే పరిమితం అయిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రారని.. ప్రజా సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు.

## 15 వేలతో ఏం పండుగ చేసుకోవాలి ఆటో డ్రైవర్ల సేవలో స్కీమ్‌పై పేర్ని నాని సెటైర్లు

**విజయవాడ:** విజయవాడలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంపై మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని డైలాగులు కొడుతు న్నారని తెలిపారు. రూ.15వేలతో ఏం పండుగ చేసుకో వాలని ప్రశ్నించారు. మంగళగిరిలోని వైసీపీ కార్యాలయంలో పేర్ని నాని మాట్లాడుతూ.. అసలు ఈ పథకాన్ని ప్రారంభించినదే వైఎస్ జగన్ అని గుర్తుచేశారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారం భోత్సవంలో పండుగ చేసుకోండి అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని పేర్ని నాని గుర్తుచేశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు వేశామని గప్పాలు కొడుతున్నారని మండిపడ్డారు. రూ.15వేలతో ఏ పండుగ చేసుకోవాలని నిలదీశారు. ఆటోకు పెండింగ్ చలానాలు ఉంటే డబ్బులివ్వారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో





అందరికీ వేస్తామని చెప్పి.. ఇప్పుడు కొందరికే వేస్తారా అని నిలదీశారు.ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారని పేర్ని నాని విమర్శించారు. మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు జిల్లా సరిహద్దులు దాటడానికి వీల్లేదని అంటున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్లకు కూటమి నేతలు ఎన్నో హామీలిచ్చారని.. ఇప్పుడు వాటన్నింటికీ చేతులెత్తేశారని అన్నారు.


## అన్నదాన కార్యక్రమంలో విషాదం చిన్నారుల మీద పడ్డ గంజి



**విశాఖ :**అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు.ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

## ఆటోల వెనుక కొటేషన్లపై నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు

**విజయవాడ:**ఆటోల వెనుక ఉండే కొటేషన్లపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ ఆటోల వెనుక ఉండే కొటేషన్లను చదువుతుంటానని చెప్పారు. అవి చదువు తుంటే వారి మనసు ఏంటో అర్థమవుతుందని అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఆటోల వెనుక ఉన్న కొటేషన్లు చదువుతుంటానని తెలిపారు. అలాగే తనకు నచ్చిన కొన్ని కొటేషన్లను తెలిపారు. ' వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు.. మొక్క నాటితే దానివల్ల వర్షం కురుస్తుందని చెప్పండి' అని ఒక కొటేషన్ చదివానని తెలిపారు. ఆ కొటేషన్ ద్వారా ప్రకృతిపై ప్రేమను పెంపొందించేందుకు తనవంతు ప్రయత్నం చేశాడని తెలిపారు. 'అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి', 'జర భద్రం భయ్యా.. మనందరం చల్లగా ఇంటికెళ్లాలి' అనే కొటేషన్లు కూడా సమాజం పట్ల వారి బాధ్యతను తెలుపుతున్నాయని అన్నారు. ఇక కొన్ని కామెడీ కొటేషన్లను కూడా తాను చదివానని తెలిపారు. ' అప్పు చేసి కొన్నా.. నన్ను చూసి ఏడవద్దు', ' హాయ్ అని ఆశపెట్టొద్దు.. బాయ్ అని బాధ పెట్టొద్దు' అనే కొటేషన్లు తనకు నవ్వు తెప్పించాయని పేర్కొన్నారు. ఇక ఆటో డ్రైవర్లు సమాజం పట్ల ఎంతో బాధ్యతతో ఉంటారని.. ఎవరైనా ఆటోలో ఏదైనా మరిచిపోతే పోలీసులకు అప్పగిస్తారని తెలిపారు.యువగళం




పాదయాత్ర సమయంలో ఆటో డ్రైవర్లతో తాను ప్రత్యేకంగా మాట్లాడానని చంద్రబాబు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీ శక్తి పథకం అమలు సమయంలో ఆటో డ్రైవర్ల గురించి ఆలోచన చేశామని తెలిపారు. ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తే ఆటో డ్రైవర్ల ఉపాధికి ఇబ్బంది అవుతుందని చర్చించామని పేర్కొన్నారు. కేబినెట్ మీటింగ్‌లో ఆటో డ్రైవర్ల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారం భిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఆటో డ్రైవర్ కు ఏటా రూ.15వేలు ఇస్తున్నామని చెప్పారు. ఈ పథకం కోసం రూ.436 కోట్లు ఖర్చవుతుందని.. ప్రభుత్వానికి భారమే అయి నప్పటికీ.. తమ ప్రభుత్వం ఆనందంగా మోస్తుందని తెలిపా రు.వైసీపీ ప్రభుత్వంలో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గతంలో కుడి చేత్తో రూ.10వేలు ఇచ్చి.. గ్రీన్ ట్యాక్స్ పేరుతో రూ.20వేలు లాగేసేవారని విమర్శించారు. గుంతల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ముందుకొచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్ తగ్గించామని తెలిపారు. రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలు మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. పేదవాడి కారు ఆటో.. చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే.. బస్సు, రైలు ఎక్కాలన్నా ఉండాల్సింది ఆటోలే అని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

# కరూర్ ఘటనపై నివేదిక వెల్లడించండి

## - సీఎంకు బీజేపీ నిజ నిర్ధారణ కమిటీ లేఖ



**చెన్నై:** కరూర్‌లో తమిళ గ వెట్రి కళగం (టీవీకే) రాజకీయ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటపై పూర్తిస్థాయి నివేదికను బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన ఎంపీల నిజనిర్ధారణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ కమిటీ సీఎంకు శుక్రవారం లేఖ రాసింది. టీవీకే అధ్యక్షుడు విజయ్ గత శనివారం కరూర్‌లో చేపట్టిన రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా, మరో 110 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరూర్ ఘటనపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని కేంద్రమాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో ఎంపీల బృందాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నియమించారు. ఎంపీలు హేమమాలిని, తేజశ్వి సూర్య, బ్రిడ్జ్‌లాల్, శ్రీకాంత్ షిండే (శివసేన), అపరాజిత సారంగి, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్ (టీడీపీ)తో ఏర్పాటైన ప్రత్యేక బృందం కరూర్‌లో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చింది. కరూర్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కూడా ఈ ఎంపీల బృందం పరామర్శించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఈ కమిటీకి సారథ్య వహించిన ఎంపీ అనురాగ్ ఠాకూర్ సీఎం స్టాలిన్‌కు రాసిన లేఖలో వివరాలిలా ఉన్నాయి. ఎన్‌డీఏ కూటమి తరపున ఎనిమిది మంది ఎంపీల బృందం తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాలను కలుసుకున్నామని, ఈ దుర్ఘటనపై అన్ని వైపుల నుంచి సందేహాలు వస్తున్నాయన్నాని ఆ లేఖలో పేర్కొంది. తొక్కిసలాట ఘటనలో డీఎంకేనే ఇరుకున పెట్టాలని టీవీకేకి కమలం పార్టీ నేతలు సూచించినట్లు సమాచారం. అంతేకాదు, తొక్కిసలాట సంక్షోభం నుంచి బయటపడేందుకు ఓపికగా ముందుకు వెళ్లాలని కూడా సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, రాష్ట్రంలో ఏఐఏడీఎంకేతో పొత్తులో ఉన్న బీజేపీ ఆ పొత్తు దెబ్బతినకుండా జాగ్రత్తగా ముందుకు వెళ్తోంది. బీజేపీతోపాటూ కాంగ్రెస్ కూడా టీవీకేని సంప్రదించినట్లు తెలిసింది. డీఎంకే, ఏఐఏడీఎంకే ఆధిపత్యం వహిస్తున్న తమిళ రాజకీయాల్లో తమ ముద్ర వేసుకునేందుకు జాతీయ పార్టీలు కరూర్ ఘటనను ఓ అవకాశంగా భావిస్తున్నాయనడానికి ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుందని విజయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజా పరిస్థితుల్లో ఆయన తన వ్యూహాలు మార్చుకునే అవకాశం లేకపోలేదు. అయితే, ముఖ్యమంత్రిగా ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించడంతో పాటు ఈ విషాదకర ఘటనకు మూల కారణాలపై వెల్లడించేలా అధికారులను ఆదేశించాలని కోరింది. "కరూర్ దుర్ఘటనకు మూల కారణాలు ఏంటి? ఇంత భారీస్థాయిలో గుమిగూడటానికి కారణమేంటి? ఈ సమావేశం ప్రారంభంకావడానికి ముందు, వెనుక చేపట్టిన ముందస్తు చర్యలు ఏంటి? ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోదలచారు" అని లేఖలో పేర్కొంది. ఈ నివేదికను ప్రజలు కూడా తెలుసుకునేలా విడుదల చేయాలని కోరింది.

## రాజకీయాల్లో నెగ్గుకు రావడం అంత సులభం కాదు.



**చెన్నై:** వెండి తెరపై నటించినంతగా రాజకీయాల్లో నటించడం సులభం కాదని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌ను ఉద్దేశించి అసెంబ్లీ స్పీకర్ అప్పావువ్యాఖ్యానించారు. తిరునల్వేలిలో శుక్రవారం డీఎంకే కూటమి నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, కరూర్‌లో గత శనివారం 19 అడుగుల వెడల్పు రోడ్డులో 12 అడుగుల వెడల్పు కలిగిన వాహనంలో నిల్చుని విజయ్ రోడ్‌షో నిర్వహించడం వల్లే తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు గాల్లో కలిశాయని,దీనికి ఆయనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విజయ్ ఏడు నిమిషాల షూటింగ్ ముగించుకుని ప్రాణాలు కోల్పోయిన వారి గురించి పట్టించుకోకుండా వెంటనే ప్రత్యేక విమానంలో చెన్నైకి పారిపోయారని, అయితే ముఖ్యమంత్రి స్టాలిన్‌కరూర్ దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే రాత్రికి రాత్రే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శించి ఓదార్చారని, మృతులకు అంజలి ఘటించారని,అక్కడే ఉండి సంబంధిత శాఖ మంత్రులు, అధికారులతో జాప్యం లేకుండా సహాయ కార్యక్రమాలు చేయించారన్నారు. తన రోడ్‌షోలో తొక్కిసలాటలో మృతిచెందిన వారి బంధువులను, క్షతగాత్రులను పరామర్శించకుండా వెళ్లిన విజయ్ రాజకీయ అజ్ఞాని అని, ఆయనకు ఆర్ఎస్ఎస్, బీజేపీ పెద్దల అండదండలున్నాయని స్పీకర్ విమర్శించారు.


# ఎన్నికల సన్నద్ధతను సమీక్షించిన ఈసీ 12 రాజకీయ పార్టీలతో భేటీ

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. 12 పార్టీల ప్రతినిధులతో. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. ఒకే విడతలో ఎన్నికలకు జేడీయూ విజ్ఞప్తిరాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్లు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది.




మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ఠ ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి

# దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది



**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్ ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించినకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

# పిల్లల ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కలకలం

**జైపూర్, అక్టోబర్ 4:** రాజస్థాన్‌లో దగ్గు మందు సిరప్ తాగిన మరో ముగ్గురు పిల్లలు మరణించడం కలకలం రేపుతోంది. సికార్ జిల్లాలో డెక్స్‌ట్రోమెథార్ఫాన్ లిప్యుట్ కలిగి ఉన్న కాఫ్ సిరప్ తాగిన పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురై ఐసీయూలో చేరారు. వీరిలో మొత్తం ముగ్గురు పిల్లలు మరణించగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. అటు మధ్యప్రదేశ్‌లో తొమ్మిది మరణాలతో కలిపి మొత్తం 11 మంది పిల్లలు బలయ్యారు. దీంతో రాజస్థాన్ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. మందుల నాణ్యతా ప్రమాణాల విషయంలో అలసత్వం చూపారనే కారణంపై డ్రగ్ కంట్రోలర్ రాజారాం శర్మను విధుల నుంచి సస్పెండ్ చేసింది. జైపూర్‌కు చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన 19 మందులు, ముఖ్యంగా డెక్స్‌ట్రోమెథార్ఫాన్ కలిగి ఉన్న కాఫ్ సిరప్‌ల పంపిణీని పూర్తిగా ఆపేసింది. 2012 నుంచి 10,000కి పైగా శాంపిల్స్ పరీక్షించగా 42 మందుల నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని ఎండీ పుఖ్రాజ్ సేన్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ఈ అంశంపై హైలెవల్ ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు. మందుల నాణ్యతపై ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ ప్రకారం పిల్లలు, గర్భిణులకు సంబంధించి ప్రమాదకర మందుల వార్నింగ్ లేబుల్స్ తప్పనిసరి చేశారు. అటు, కేంద్రం 2021 అడ్వైజరీ ప్రకారం 4 ఏళ్ల లోపు పిల్లలకు డెక్స్‌ట్రోమెథార్ఫాన్ ఇవ్వొద్దని పునరుద్ఘాటించింది తమిళనాడులో కోల్డ్రిఫ్ కాఫ్ సిరప్‌లో డయిథైలీన్ గ్లైకాల్‌కలుపుతున్నారని ల్యాబ్ టెస్టులు నిర్ధారించాయి. దీంతో కంచీపురంలోని శ్రేసన్ ఫార్మా ప్రొడక్షన్‌ను ఆపేసి, లైసెన్స్ రద్దు చేసేందుకు షో-కాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సిరప్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు సరఫరా అయినట్టు నిర్ధారించారు.





# రాసిపెట్టుకోండి 210 స్థానాల్లో గెలుపు మాదే



**చెన్నై:** రాష్ట్రప్రజల అండదండలతో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 210 స్థానాల్లో ఘన విజయం సాధించి అధికారం చేపడతామని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యద ర్శి, ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ధీమా వ్యక్తం చేశారు. 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో ఈపీఎస్ చేపట్టిన ప్రచారయాత్ర శుక్రవారం ధర్మపురి నియో జకవర్గానికి చేరుకుంది. ఈపీఎసకు రోడ్డు పొడవునా ఎన్డీయే కూటమి తరుపున స్వాగతం పలుకుతూ, ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలు ఏర్పాటు చేశారు. ఇందులో విశేషమేమిటంటే పాలక్కోడు ప్రాంతంలో ఈపీఎసను స్వాగతిస్తూ టీవీకే యువజన విభాగం కారిమంగళం ఆర్గనైజర్ టి. సెల్వం ఏర్పాటు చేసిన బ్యానర్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఆయన రోడ్‌షోలో పాల్గొని కరూర్ మృతులకు సంతాపం తెలుపుతూ రెండు నిమి షాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్య ం వహిస్తోందని, ప్రతిపక్షాల బహిరంగ సభలు, రోడ్‌షోలు, ఊరేగింపు, ర్యాలీ తదితర కార్యక్రమాలకు పోలీస్ భద్రత ఏర్పా టు చేయాలని, అయితే కరూర్‌లో భద్రతా ఏర్పాట్లు అంతంత మాత్రమే కావడంతో తొక్కిసలాటకు దారితీసి, 41 మంది ప్రాణా లు కోల్పోయారన్నారు. అధికారాన్ని తమ చేతుల్లో ఉంచుకున్న డీఎంకే ఇతరులపై నిందమోపడం సరికాదని, ఇకనైనా బహిరం గ సభలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశాం ు. ఇటీవల కాలంగా బాటిల్‌కు రూ. 10 పాట వింటుంటే మాజీమంత్రి సెంథిల్‌బాలాజీ ఎందుకు ఆందోళనకు గురవ ుతున్నారో అర్థంకావడం లేదని, కరూర్ ఘటన తర్వాత ఆయన మాటల్లో స్పష్టతలేదన్నారు. డీఎంకే కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న పార్టీలు కరూర్ ఘటనపై అధికార పార్టీకి తొత్తు లుగా వ్యవహరిస్తున్నారని, డీపీఐ నేత తిరుమా వళవన్ మనస్సా క్షిలేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అన్నాడీఎంకే ప్రభుత్వ హయా ంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డీఎంకేకు రెండుసార్లు కరూర్ సమీపంలో ఉన్న రౌంటానాలో బహిరంగ సభ జరుపుకునేందుకు అనుమతులిచ్చామని, ఆ స్థలాన్ని ఈ ప్రభుత్వం ప్రతిపక్షాల సభలకు కేటాయించడంలేదని మండిపడ్డారు. ధర్మపురి జిల్లాలో అన్నాడీఎంకే ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, శేషంపట్టి నుంచి ధర్మపురి వరకు అవుటర్ రింగురోడ్డు ఏర్పాటు చేశామని, అయితే ఈ నాలుగున్నరేళ్ల డీఎంకే పాలనలో జిల్లాకు చెప్పుదగ్గస్థాయిలో పథకాలు తీసుకురాకపోగా, అన్నాడీఎంకే పథకాలను పక్కనబెట్టారని ఈపీఎస్ ధ్వజమెత్తారు.

# మాట్లాడటానికి ఇంకేం లేదు మావోయిస్టులు లొంగిపోవాల్సిందే : అమిత్ షా

**న్యూ ఢిల్లీ ::** కేంద్రం ప్రభుత్వ ఒత్తిడి నేపథ్యంలో ఆయుధాలు వదిలేసి చర్చ లకు వచ్చే విషయంలో మావోయిస్టుల లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపదని, వాళ్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. లొంగిపోయేందు కు మావోయిస్టులు ముందుకు వస్తే తాము స్వాగతిస్తామని హోంమంత్రి అన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని, పునరా వాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి.. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని చెప్పారు. తమతో చర్చలు జరపాలని మావోయిస్టులు ప్రభుత్వాన్ని కోరుతు న్నారని ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని హోంమ ంత్రి వ్యాఖ్యానించారు. ఆర్జేడీ ఆటవిక పాలన కారణంగా బీహార్ యువత వలసలు వెళ్లాల్సి వస్తోందని ప్రధాని విమర్శించారు. ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైందన్నారు. పిల్లలకు సరైన విద్యావకాశాలు దొరకలేదని ఆరోపించారు. అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడా నికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతాదళాలు తగిన సమాధానం ఇస్తాయని ఆయన హెచ్చరించారు.



# నక్సల్స్ బెదిరింపులతో ఒకప్పుడు ఓటింగ్‌కు దూరం

**బిహార్:** బిహార్‌గయా జిల్లాలోని బారాచట్టి నియోజకవర్గం దాదాపు రెండున్నర దశాబ్దాలు నక్సలైట్ల గుప్పిట్లో ఉంది. ప్రతీసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బారాచట్టిలో పోలింగ్?ను బహిష్కరించాలని నక్సలైట్లు ఆదేశించేవారు. ఈ భయంతో ప్రజలు కూడా ఓటేయడానికి ముందుకొచ్చేవారు కాదు. అందుకు కారణం తమ ఆదేశాలను ధిక్కరించవారిని నక్సలైట్లు చంపేసేవారు. గత కొన్నేళ్లుగా భద్రతా దళాల ఆపరేషన్లు, నిఘాతో బారాచట్టిలో పరిస్థితులు మారాయి. ఇప్పుడు ప్రజలు ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో నక్సలైట్ల నుంచి విముక్తి పొందిన తర్వాత బారాచట్టి ప్రజలు ఏమంటున్నారు? ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది? తదితర విషయాలు తెలుసుకుందాం. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా బారాచట్టిగయా జిల్లాలోని బారాచట్టి అసెంబ్లీ నియోజకవర్గం పొరుగు రాష్ట్రమైన ఝార్ఖండ్ సరిహద్దులో ఉంది. ఈ ప్రాంతంలో నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువ. అందుకే ఎన్నికల పోలింగ్?ను బహిష్కరిం చమని ప్రజలను నక్సల్స్ ఆదేశించేవారు. లేదంటే తమకు ఇష్టమైన నాయకుడికే ఓటేయమని బెదిరించేవారు. రాజకీయ పార్టీల నాయకులను సైతం ప్రచారానికి రాకుండా అడ్డుకునేవారు. కానీ నేడు ఆ పరిస్థితి మారింది. అందుకు ముఖ్య కారణం భద్రతా బలగాలు. నక్సలైట్లను అడ్డుకోవడం భద్రతా బలగాలు సఫలీకృ తం అవ్వడంతో బారాచట్టి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమవుతున్నారు. కాగా బారాచట్టి నియోజకవర్గ పరిధిలో పాట్లుకా, ఝుంజ్, బీబీ పెసర, శివగంజ్ సహా మరికొన్ని గ్రామాలు ఉన్నాయి. ఓటేసేందుకు ఉత్సాహంగా ఓటర్లుత్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు బారాచట్టి ప్రాంతవాసులు ఉత్సాహంగా ఉన్నారు. అలాగే తమ ప్రాంత సమస్యలను ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు చెప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలో అభివృద్ధి ప్రధాన సమస్య అని ఝుంజ్ గ్రామానికి చెందిన రామావతార్ మాంఝీ తెలిపాడు. అయితే 1990-2015 ఎన్నికల వరకు, ఈ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఓటేయడానికి కూడా భయపడేవారని గుర్తు చేసుకున్నాడు."బారాచట్టి నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించడానికి కూడా ధైర్యం చేయలేదు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. ఈసారి ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఇక్కడ పేదరికం కారణంగా, చాలా కుటుంబాలకు విద్య ప్రాధాన్యత కాదు. పిల్లలను పనిలో పెట్టడం ద్వారా రోజువారీ ఆదాయం సంపాదిస్తారు. ఇక్కడ మొత్తం ఎస్సీ జనాభాలో దాదాపు 55.60 శాతం మంది చమర్ (రవిదాస్) కులస్థులు, 30.35 శాతం మంది దుసాద్ (పాసవాన్), 5.8 శాతం మంది ముసాహర్ కులస్థులు ఉన్నారు" అని మాంఝీ వెల్లడించాడు.



## ప్రధాని మోదీని ప్రశంసల్లో ముంచెత్తిన అమెరికన్

**అమెరికా:** ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఓ అమెరికన్ ప్రశంసల్లో ముంచెత్తాడు. భారత్ తనకు ఐదేళ్ల వీసా ఇచ్చిందని చూపుతూ మోదీని మెచ్చుకున్నాడు. ఈ మేరకు అతను తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టాడు. ఆ పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ పోస్టుపై నెటిజన్‌ల నుంచి రకరకాల స్పందనలు వస్తున్నాయి. అమెరికాకు చెందిన క్లార్ ఆంథోనీ లూయిస్ . భారత్ తనకిచ్చిన ఐదేళ్ల విసాను చూపుతూ దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ ఫొటోకు క్యాప్షన్‌గా ప్రధాని మోదీపై ప్రశంసలను పెట్టారు. భారత ప్రధాని నరేంద్రమోదీ విదేశీ ప్రతిభకు ద్వారాలు తెరిచారని, కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం విదేశీ ప్రతిభను దేశం నుంచి వెల్లగొడుతున్నారని క్లార్ విమర్శించారు. చేయడానికి, భారత్‌లో అమ్ముకోవడానికి కూడా అనుమతి ఇస్తుంది. క్లార్ ఆంథోనికి భారత్ ఇచ్చింది ఇలాంటి లాంగ్ టర్మ్ వీసానే.



ఆదివారం, అక్టోబర్ 05, 2025
చర్య
తెలుగు దిన పత్రిక



# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా




దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్‌ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయా ంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది.

---

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

**• ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి • చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం**



**న్యూఢిల్లీ,అక్టోబర్4:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్–చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ– షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ–కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ÷ూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

---

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

**• ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు**



**న్యూఢిల్లీ,అక్టోబర్4:** జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

---

# భాగ్‌సవారితో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక

**ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ**

**తిరుమల,అక్టోబర్4:** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయం లోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయం లోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.



---

# దగ్గు సిరప్‌ల దారుణం

**• కేసన్స్ ఔషధాలపై నిషేధం**

**• దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం**




**జైపూర్,అక్టోబర్4:** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
అక్టోబర్ 05, 2025



# ఎండాకాలంలో వేడిని తగ్గించి షుగర్, బీపిలను కంట్రోల్ చేసే పెసలు, ఎలా తినాలంటే

ఎండాకాలం వచ్చిందంటే చాలు పెసరపప్పు, పెసరపప్పు చారు, పెసరెట్టు ఇలా చాలా రకాలుగా పెసలని వాడతారు. దీనికి కారణం వీటిలోని గుణాల కారణంగా వీటిని తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. వీటిని మనం తినడం వల్ల ఎండాకాలంలో వచ్చే వేడిని తగ్గించుకోవచ్చు. దీనికోసం పెసలని ఎలా అయినా తినొచ్చు. అయితే, ముఖ్యంగా వీటిని ఉడికించి తింటే మరికొన్ని అద్భుత లాభాలు న్నాయి. పెసలని ప్లాంట్ బేస్డ్ ప్రోటీని చెప్పొచ్చు. ఇందులో ఎన్నో అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటిలోని ప్రోటీన్స్, విటమిన్స్ ఎ, సిలు, బాడీలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అంతేకాకుండా ఇందులో ఐరన్, వీటితో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇన్ని లాభాలున్న ఈ పెసలని ఉడికించి ఉదయాన్నే తింటే చాలా లాభాలు ఉంటాయి.



**హైబీపి తగ్గేందుకు**

హైపీబి ఉన్నవారికి పెసలు చాలా మంచివి. రెగ్యులర్‌గా పెసలని ఏదో రకంగా తీసుకుంటే బ్లడ్ ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇందులోని విటమిన్స్ హార్మోన్స్‌ని ప్రేరేపిస్తాయి. దీంతో ఎదిగే పిల్లలకి ఇది మంచి ఆహారమని చెప్పొచ్చు. ఆరోగ్యానికే కాదండి అందానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. పెసల్ని రెగ్యులర్‌గా తింటే యవ్వనంగా కనిపిస్తారు. ఇందులోని కాపర్ చర్మంపై ముడతల్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌ని నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని త్గిస్తాయి.

**రక్తప్రసరణజి**

పెసలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. వీటిని తినడం వల్ల రక్తం పెరిగి రక్త సరఫరా సరిగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులోని ఐరన్ శరీరంలోని అవయవాలకి ఆక్సీజన్‌ని సమృద్ధిగా అందిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా పెసలని డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

**షుగర్ కంట్రోల్ అయ్యేందుకు**

పెసలలో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీ ఇన్సులిన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా బ్లడ్ గ్లూకోజ్, ఫ్యాట్ లెవల్స్‌ని కూడా తగ్గిస్తుంది. ఈ కారణం వల్లే బరువు కూడా ఈజీగా తగ్గుతారు. షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారు రెగ్యులర్‌గా పెసలని వారి డైట్‌లో యాడ్ చేసుకోండి.

**జీర్ణ వ్యవస్థకి**

పెసలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ హెల్దీగా మారుతుంది. మలబద్ధకంగా, అజీర్ణం, బ్లోటింగ్ వంటిసమస్యలన్నీ తగ్గుతాయి. దీనికోసం రెగ్యులర్‌గా పెసలని తీసుకోవాలి. అంతేకాకుండా, పెసలని తినడం వల్ల బ్రెయిన్ హెల్దీగా మారుతుంది. న్యూరల్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

**మజిల్స్ పెరిగేందుకు**

జిమ్ చేసేవారు మజిల్స్ పెరగాలని చాలా కసరత్తులు చేస్తారు. రకరకాల ఫుడ్స్ తీసుకుంటారు. ఎన్నెన్నో ఎక్సర్‌సైజెస్ చేస్తారు. ప్రోటీన్ షేక్స్ వంటివి తీసుకుంటారు. వాటి బదులు పెసలని హ్యాపీగా తీసుకోవచ్చు. దీని వల్ల కూడా మజిల్స్ పెరుగుతాయి. జిమ్ చేసేవారు మాత్రమే కాదు, మజిల్స్, మజిల్ పవర్ పెంచుకోవానలుకునేవారు ఈ పెసలని రెగ్యులర్‌గా వారి డైట్‌లో చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీంతో పాటు ఇందులో కాల్షియం ఉంటుంది. దీంతో ఎముకలు కూడా బలంగా మారతాయి.

**ఎలా తినాలంటే**

ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తినడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. పెసలని మనం మొలకల్లా చేసి తినొచ్చు. లేదా మనం ఉడికించి తినొచ్చు. దీని వల్ల మంచి ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందుతుంది. రోజంతా యాక్టివ్‌గా తింటారు. పైగా, ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందాల్సిన పోషకాలు. దీని వల్ల చాలానే లాభాలు ఉంటా యి. అయితే, మనం పచ్చి మొలకల బదులు వీటిని ఉడికించి తింటే ఫుడ్ పాయిజ నింగ్ వంటి సమస్యలు అయ్యే అవకాశం తక్కు వగా ఉంటుంది. వీటిని చక్కగా మనం రోజూ డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెసరపప్పు చారు, పెసరపప్పు పులగం, పెసరపప్పు హల్వా, పెస రపప్పు పొంగల్ అబ్బో ఇలా చాలా రకాలుగా చేయొచ్చు.

# రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..?

రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..? వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. 50 ఏళ్లు నిండితే చర్మం ముడతలు పడితే ఫర్వాలేదు. కానీ కొందరికి చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. అయితే నిజానికి మనం రోజూ పాటించే జీవనశైలి, తీసుకునే ఆహారాలే మనకు ఇలాంటి సమస్యలను తెచ్చి పెడతాయి. ముఖ్యంగా మనం రోజూ చేసే కొన్ని రకాల పనుల వల్లే మనకు త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. అయితే ఎందుకు ఇలా జరుగుందో తెలుసుకుంటే ముందుగానే సమస్యను నివారించవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు.



**ఒత్తిడి..**

ప్రస్తుతం చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మనకు వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం ఒత్తిడే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి అధికంగా ఉంటే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇది మన ఆరోగ్యంపై నెగెటివ్‌గా ప్రభావం చూపే హార్మోన్. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. కనుక ఒత్తిడి లేని జీవితం గడపాలి. అందుకుగాను యోగా, మెడిటేషన్ చేయాలి. రోజూ పచ్చని ప్రకృతిలో కాసేపు గడపాలి. మీకు ఇష్టమైన సంగీతం కాసేపు వినాలి. పుస్తక పఠనం చేయవచ్చు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే సరదాగా వారితో కాసేపు ఆడుకోండి. మీ ఒత్తిడి మొత్తం మటుమాయం అవుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చేయవచ్చు.

**నెగెటివ్ ఆలోచనలు..**

కొందరికి ఎల్లప్పుడూ నెగెటివ్ ఆలోచనలే అధికంగా వస్తుంటాయి. రోజూ అన్ని విషయాల్లోనూ నెగెటివ్ ఆలోచనలే చేస్తుంటారు. ఏ పని చేసినా అందులో పాజిటివ్ కోణాన్ని వెదకరు. నెగెటివ్ ఆలోచనలే చేస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మీరు ఏ పని చేస్తున్నా రిజల్ట్ పాజిటివ్‌గానే వస్తుందని ఫిక్స్ అవ్వాలి. పాజిటివ్ దృక్పథంతోనే ఉండాలి. దీంతో ఆరోగ్యం మెరుగు పడుతుంది. మీరు ఎంత ఎక్కువ నెగెటివ్ ఆలోచనలు చేస్తే మీకు అంత త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ పాజిటివ్ ఆలోచనలే చేయాలి. అలాగే రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. రాత్రి పూట పాలలో తేనె కలిపి తాగినా లేదా పడుకునే ముందు కాసేపు పుస్తకాలను చదివినా ఫలితం ఉంటుంది. చక్కగా నిద్ర పడుతుంది. సరిగ్గా నిద్రపోతే మీ వయస్సును వెనక్కి మళ్లించవచ్చు.

**ఆహారం, ఇతర అంశాలు..**

రోజంతా ఎండలో తిరిగినా కూడా చర్మానికి మంచిది కాదు. రోజుకు కనీసం 20 నిమిషాలు విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో ఉండవచ్చు. కానీ అంతకు మించి ఎండలో తిరగరాదు. దీని వల్ల చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వచ్చేస్తాయి. అలాగే ధూమ పానం మానేయాలి. ఇది కూడా త్వరగా వృద్ధా ప్యం వచ్చేలా చేస్తుంది. జంక్ ఫుడ్, నూనె పదార్థాలు కొవ్వు ఆహారం అతిగా తింటున్నా కూడా త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయి. ఇవి చర్మాన్ని త్వరగా నాశనం చేస్తాయి. దీంతో త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలను మానేయాలి. అలాగే మద్యం సేవించ కూడదు. రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగా లి. ఈ విధమైన సూచనలు పాటిస్తే మీ చర్మం పై వచ్చే ముడతలను పోగొట్టవచ్చు. మీ వయస్సును వెనక్కి మళ్లించి యవ్వనంగా కనిపించవచ్చు. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు.

# బాడీలోని యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గేందుకు ఏం తినాలి, ఏం తినకూడదు, లిస్ట్ ఇదే

ఏ సమస్య అయినా మనం తీసుకునే ఫుడ్‌తోనే పెరుగుతుంది. తగ్గుతుంది. అందుకే, సమస్యని తగ్గించేందుకు సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అలానే యూరిక్ యాసిడ్ కూడా. మనం సాధారణంగా తీసుకునే ఆహారంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమై యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుందని, కానీ, కొన్నిసార్లు యూరిక్ యాసిడ్ ఎక్కువగా విడుదలై మూత్రం ద్వారా వెళ్లనప్పుడే సమస్య వస్తుంది. బయటికి వెళ్లని యూరిక్ యాసిడ్ రక్తంలోకి వెళ్తుంది. ఇలా రక్తంలోకి చేరిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్ యూరిసిమియాకి దారి తీస్తుంది. అధిక బరువు ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. బాడీలో యూరిక్ యాసిడ్ పెరగడం అంత మంచిది కాదు. అందుకే, దీనిని తగ్గించుకోవాలి. దీనికోసం ఏం తినాలి, ఏం తినకూడదో తెలుసుకోండి.




**యూరిక్ యాసిడ్ పెరిగితే**

బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కిడ్నీలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో మూత్ర విసర్జనలో సమస్యలు ఏర్పడి హైబీపి, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య పెరిగి నడవడానికి కూడా కొన్నిసార్లు ఇబ్బందులు వస్తాయి. రక్తంలో యూరిక్ ఆమ్లం పెరిగితే హైపర్ యూరిసిమియాగా మారుతుంది. దీంతో మన కాలి బొటనవేలు దగ్గర యూరిక్ యాసిడ్స్ పేరుకుపోయి కాలివేలు వస్తుంది. దీనినే గౌట్ అంటారు. ఇది ముదరితే గౌట్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. అందుకే, ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ఇవే కాకుండా, గౌట్‌ని తగ్గించే ఆహార పదార్థాలు కొన్ని ఆహారాల్లో ఉంటాయి. అలానే సమస్యని పెంచే ఫుడ్స్ కూడా ఉంటాయి. వీటి గురించి సమస్య ఉన్నవారు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోకూడని ఫుడ్స్**

రెడ్ మీట్,సీ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, బఠానీలుజి, బచ్చలికూరజి, పల్లీలుజి, ఎండుద్రాక్ష, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, షుగర్ ఫుడ్స్, బేవరేజెసజి.

**యూరిక్ యాసిడ్ ఉన్నప్పుడు ఏం తినాలి**

విటమిన్ సి ఫుడ్స్, సీజనల్ ఫ్రూట్స్,పాలకూరజి పాలు, డెయిరీ ప్రోడక్ట్స్ అన్ని రకాల బెర్రీస్ రేగిపండ్లు, నేరేడు పండ్లు, చెర్రీస్‌జి

**ఒమేగా ఫ్యాటీ యాసిడ్ ఎక్కువగా ఉన్న ఫుడ్**

**మీల్ మేకర్, సోయా ప్రోడక్ట్స్**

గ్రీన్ టీ, బార్లీ నీరు, ఎక్కువగా నీరు, కాఫీజి బ్లాక్ కాఫీ

**తగ్గేందుకు ఏం చేయాలి**

హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోండి. మంచి డైట్ ఫాలో అవ్వండి.ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవద్దుహెల్దీ ఫుడ్స్ కూడా మితంగానే తీసుకోవాలి.

**బరువు తగ్గడం**

బరువు ఎక్కువగా ఉంటే గౌట్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, బరువు తగ్గండి. కేలరీలని తగ్గించండి. బరువు తగ్గితే యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో కీళ్లపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఎంత హైడ్రేట్‌గా ఉంటే అంత మంచిది. ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. లోఫ్యాట్ మిల్క్, పప్పుల వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

# బ్లాక్ సీడ్స్ అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..? తెలిస్తే ఇప్పుడే తీసుకుంటారు..!

మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడిగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.



**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**


బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సింద్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# పింక్ కలర్ జామ పండ్లు మీకు కనిపించాయా.. అయితే విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?

జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబోఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.



**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటీన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.

**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# శత్రువులను ఓడించేందుకు చాణక్యుడు ఏం చెప్పాడో తెలుసా..?

జీవితంలో విజయానికి స్నేహితులే కాదు, శత్రువులు కూడా అవసరమేనని చాణక్యుడు చెబుతాడు. మన ఎదుగుదలకు, బలంగా మారేందుకు శత్రువుల వ్యూహాలు కూడా ఒక మార్గం చూపుతాయి. శత్రువులను ఎలా గుర్తించాలి..? వారిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ విషయాల్లో చాణక్యుడి నిబంధనలను అనుసరించడం వల్ల విజయం సాధించవచ్చు. చాణక్యుడి నిబంధనల ప్రకారం జీవితంలో ముందుకు సాగేందుకు స్నేహితులు ఎంత ముఖ్యమో శత్రువులు కూడా అంతే అవసరం. ఎందుకంటే మన శత్రువులే మన విజయానికి కారణమవుతారు. జీవితంలో శత్రువులను ఎదుర్కోవడం అంత సులభం కాదు. కొన్నిసార్లు మన శత్రువులను మనం గుర్తించలేము. కానీ కంటికి కనిపించని శత్రువు కూడా మనకు కష్టాలు, దురదృష్టం తెచ్చిపెట్టగలడు మనకు తెలియకుండానే కొందరు మనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. వాళ్లు మనకు ప్రత్యక్షంగా ఎదురు కాకుండా.. స్నేహపూర్వకంగా నటిస్తూ, మనకు సహాయం చేస్తునట్లు నటిస్తారు. ఇలాంటి వారు మంచి పేరు కోల్పోయిన శత్రువులకన్నా ఇంకా ప్రమాదకరమైనవారు. ఇలాంటి వారిని గుర్తించి వారిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. శత్రువులకు ప్రతిఘటనగా మనస్సు మీద ఆధిపత్యం కలిగి ఉండటమే మొదటి పద్ధతి.



చాణక్యుడి మాటల్లో శత్రువులను శక్తితో అదుపులో పెట్టకూడదు. వారికి మనసులో స్థానం సంపాదించాలి. ఎంత బలంగా ఉన్నా శత్రువుల బలహీనతలను అర్థం చేసుకుని వారి మనస్సులోకి ప్రవేశించాలి. శత్రువుల మనస్సును అర్థం చేసుకున్నవారు విజయానికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు కనుగొంటారు. ఇది విజయానికి దారి తీస్తుంది. శత్రువుతో వాదనకు దిగకుండా ఉండటం మంచిదని చాణక్యుడు చెబుతాడు. వాదనలోకి దిగే ముందు, ఆ వాదన వల్ల కలిగే మంచి–చెడులను ఆలోచించాలి. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం.. మన శత్రువులతో కూడా సహనంతో, స్పష్టంగా మాట్లాడటం. మాటలే యుద్ధంలో ముఖ్యమైన ఆయుధాలు. వారిని అవమానించడం లేదా నిందించడం వల్ల మాత్రమే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, పరస్పరంగా అర్థం చేసుకునేలా చూడాలి. శత్రువులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి వ్యూహాలు వేస్తున్నారో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైన పద్ధతిగా చాణక్యుడు చెబుతాడు. శత్రువులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మనకు అవగాహన ఉంటే వారు ఏం చేయబోతున్నారో ముందుగానే అంచనా వేయగలుగుతాము. శత్రువులను ఎదుర్కోవడంలో విజయవంతం కావాలంటే మన మాటలు కంటే మన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన అనుభవాలను , రహస్యాలను సన్నిహితులకి మాత్రమే చెప్పాలి.

ఆదివారం,
అక్టోబర్ 05, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# ఈ సీజన్‌లో రోజూ ఒక నారింజ పండును తినడం మరిచిపోకండి..!

నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ఈ సీజన్‌లో కచ్చితంగా రోజుకు ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో సహజంగానే మన శరీరంలోని ద్రవాలు త్వరగా ఆవిరైపోతుంటాయి. మూత్రం కన్నా చెమట ఎక్కువగా వస్తుంది. అయితే ఈ సమస్యను తగ్గించేందుకు, మూత్రం ఎక్కువగా వచ్చేలా చేసేందుకు నారింజ పండ్లు దోహదం చేస్తాయి. దీంతో శరీరంలోని ద్రవాలు పోకుండా ఉంటాయి. అలాగే వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లి పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.



### రోగ నిరోధక శక్తికి..

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడుతున్నవారు నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా ఉండి ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. సినీ తారలు చాలా మంది నారింజ పండ్లను రోజూ తింటారు. అందుకనే వారు వృద్ధాప్య వచ్చినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. కాబట్టి మీరు కూడా ఎల్లప్పుడూ యవ్వ నంగా కనిపించాలంటే నారింజ పండ్లను తింటుండాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

ఈ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా అజీర్తి సమస్య తగ్గుతుంది. భోజనం చేశాక కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. అలాంటి వారు నారింజ పండ్లను తింటుండాలి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ పండ్లను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. మలబద్ధకానికి కూడా నారింజ పండ్లు చక్కని ఔషధంలా పనిచేస్తాయి. మలబద్ధకం ఉన్నవారు నారింజ పండును రోజుకు ఒకటి తింటుంటే ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తుంది. గాయాలు లేదా పుండ్లు అయిన వారు రోజుకు ఒక నారింజ పండును తింటుంటే త్వరగా వాటిని మానేలా చేయవచ్చు

### అధిక బరువు తగ్గేందుకు..


అధిక బరువును తగ్గించేందుకు కూడా నారింజ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. అలాగే ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గవచ్చు. నారింజ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కణజాలాన్ని రక్షిస్తాయి. వ్యాధుల బారిన పడకుండా చూస్తాయి. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఎందుకంటే నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఈ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. ఇలా నారింజ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీరు సరిగ్గా నిద్రించడం లేదని అర్థం..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయాలి. సమయానికి నిద్రించాలి. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతో పాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయాలి. సమయా నికి నిద్రించాలి. రోజుకు తగినన్ని గంటల పాటు నిద్రపోవాలి. అప్పుడే మనం అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. కానీ ప్రస్తుతం నడుస్తున్న ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా చాలా మంది నిత్యం అనేక సంద ర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ సరిగ్గా నిద్ర పోవడం లేదు. దీంతో అనేక జీవనశైలి వ్యాధులు వస్తున్నాయి. అధికంగా బరువు పెరుగుతు న్నారు. టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల బారిన పడుతున్నారు. వీటిన్నింటికీ ప్రధాన కారణం నిద్రలేకపోవడమే అని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా చెబుతున్నారు. ఈ క్రమంలోనే మనం సరిగ్గా నిద్రించకపోతే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా నిద్రసరిగ్గా పోవడం లేదని అర్థం చేసుకోవచ్చు.

### తీవ్రమైన అలసట..

ముందు రోజు రాత్రి సరిగ్గా నిద్రలేకపోతే ఉదయం నిద్ర లేచిన వెంటనే అలసటగా ఉంటుంది. చిన్న పని చేసినా అలసిపోయినట్లు నీరసంగా మారిపోతారు. నిద్ర సరిగ్గా లేదని చెప్పేందుకు ఇది ప్రధాన లక్షణం. అలాగే సరిగ్గా నిద్రించకపోతే మెదడు మొద్దుబారిపోయినట్లు అవుతుంది. దీంతో జ్ఞాపకశక్తి తగ్గుతుంది. ఏ పని మీద ఏకాగ్రత ఉండదు. బద్దకంగా అనిపిస్తుంది. ఏ పని కూడా చేయాల నిపించదు. సరిగ్గా నిద్రించకపోతే హార్మోన్లపై ప్రభావం పడుతుంది. ఇవి డిప్రెషన్‌ను కలిగిస్తాయి. సరిగ్గా నిద్రలేకపోతే ఆ రోజంతా విచారంగా, మూడీగా ఉంటారు. ఏదో కోల్పోయినట్లు దిగులుగా ముఖం పెడతారు. విచారంతో ఇబ్బ ందిపడతారు.



### ఆహారాన్ని అతిగా తినడం..

నిద్ర సరిగ్గా లేని వారు ఆహారం అధికంగా తింటారని వైద్యులు చెబుతున్నారు. మీరు కూడా ఆహారాన్ని అతిగా తింటున్నారేమో చెక్ చేసుకోండి. ఇందుకు నిద్రలేమిని ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇలా జరిగితే అధిక ంగా బరువు పెరుగుతారు. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దీంతో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. సరిగ్గా నిద్రలేకపోతే దాని ప్రభావం మన శరీర రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. రోగ నిరోధక శక్తితగ్గుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా మారుతుంది. దీర్ఘకాలంగా ఇది జరిగితే తరచూ దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. అవి అసలు ఒక పట్టానతగ్గవు. ఈలక్షణాలన్నీనిద్రలేమినిసూచిస్తాయి.

### కళ్లపై ప్రభావం..

సరిగ్గా నిద్రించకపోతే వాహనాలను డ్రైవింగ్ చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. రోడ్డు మీద ధ్యాస ఉండదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. సరిగ్గా నిద్రించని ప్రభావం కళ్లపై కూడా పడుతుంది. అలాంటి వారికి కళ్లు మసకగా కనిపిస్తుంటాయి. సరిగ్గా నిద్రిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. సరిగ్గా నిద్రలేని వారు ఆహారం అధికంగా తీసుకుని బరువు కూడా పెరుగుతారు. ఇది షుగర్ వ్యాధికి కూడా కారణం అవుతుంది. కనుక మనం రోజూ తగినన్ని గంటల పాటు కచ్చితంగా నిద్రించాలి. రాత్రి 10 గంటల వరకు నిద్రించి ఉదయాం 5 లేదా 6 గంటలకు నిద్ర లేవాలి. తరువాత వ్యాయామం చేయాలి. అనంతరం మీకు కావల్సిన పనులను చేసుకోవచ్చు. ఇలాంటి దినచర్యను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఫిట్ నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

# మీ శరీరం ఈ లక్షణాలను తెలియజేస్తుందా..? అయితే పొటాషియం లోపం ఉన్నట్లే..!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవా లని పోషకాహాన నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలని పోషకాహాన నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అన్ని పోషకాలు సక్రమంగా లభిస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. పోషకాల లోపం వస్తే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. ఇక మన శరీరానికి అవసరం అయిన ముఖ్యమైన పోషకాల్లో ఒకటైన పొటాషియం లోపిస్తే కూడా శరీరం పలు సంకేతాలను సూచిస్తుంది. దాన్ని బట్టి పొటాషియం లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

### ద్రవాలు సమతుల్యంలో..


పొటాషియం మన శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. శరీరంలో రక్త సరఫరా ను మెరుగు పరుస్తుంది. ఇది లోపిస్తే ఆయా పనులకు ఆటంకం ఏర్పడుతుంది. పొటాషియం స్థాయిలు శరరీంలో తక్కువగా ఉంటే కండరాల్లో అసౌకర్యం ఏర్పడుతుంది. కండరాలు దృఢంగా, గట్టిగా మారుతాయి. ఆ ప్రాంతం మీద చేతితో టచ్ చేస్తే స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. శరీరంలో పొటాషియం స్థాయిలు తగ్గితే తీవ్రమైన అలసట, నీరసం కనిపిస్తాయి. చిన్న పని చేసినా విపరీతమైన అలసట వస్తుంది. బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది. పొటాషియం లోపం ఉంటే కండరాలు బలహీనంగా మారుతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోతుంటాయి. దీంతో నొప్పి విపరీతంగా ఉంటుంది.

### రక్త సరఫరాకు..

పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను నియంత్రిస్తుంది. పొటాషియం తగినంతగా లేకపోతే రక్త సరఫరాపై నియంత్రణ ఉండదు. దీంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలి. అలాగే పొటాషియం తక్కువగా ఉంటే కొందరికి మలబద్ధకం సమస్య కూడా వస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరగదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం ఏర్పడుతాయి. మలబద్ధకంతో ఇబ్బందులు పడుతుంటారు. పొటాషియం లోపం వల్ల శరీరంలో కొన్ని భాగాలపై టచ్ చేస్తే కొందరికి స్పర్శ లేనట్లు అనిపిస్తుంది.

### షుగర్ లాంటి లక్షణాలు..

షుగర్ బారిన పడిన వారికి తరచూ దాహంగా అనిపించడం, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం వంటి సమస్యలు వస్తాయన్న సంగతి తెలిసిందే. అయితే పొటాషియం లోపం ఉన్నా కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. కనుక దీన్ని షుగర్ కావచ్చని కొందరు అనుమానిస్తారు. అయితే షుగర్ టెస్ట్ చేయిస్తే అసలు విషయం తెలిసిపోతుంది. ఒక వేళ షుగర్ లేకున్నా ఈ లక్షణాలు కనిపిస్తుంటే దాన్ని పొటాషియం లోపంగా అనుమానించాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. పొటాషియం లోపం వల్ల శ్వాసకకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఊపిరితిత్తులు ఇబ్బందులకు గురవుతాయి. అందుకనే శ్వాసకు సమస్యగా ఉంటుంది. ఇక పొటాషియం మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది. అరటి పండ్లు, నారింజ, పాలకూర, చిలగడదుంపలు, అవకాడో, బీన్స్, పెరుగు, చేపలు, ఆలుగడ్డలు, టమాటాలు వంటి ఆహారాల ను తింటుంటే పొటాషియం లోపం నుంచి బయటపడవచ్చు.





# శనివారం రోజున పొరపాటున ఈ 7 పనులు చేస్తే.. జీవితంలో కష్టాలకు వెల్కం చెప్పినట్లే..



జ్యోతిషశాస్త్రంలో శనీశ్వరుడు కర్మ ప్రదాత. న్యాయాధిపతిగా పేర్కొంది. జ్యోతిషశాస్త్రంలో శనిశ్వరుడిని అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణిస్తారు. శని దేవుడు మంచి చెడుల ఆధారంగా ఫలితాలను ఇస్తాడు. అయితే అదే సమయంలో కొన్ని పనులు చేస్తే చాలా కోపంగా ఉంటాడు. అటువంటి పరిస్థితిలో శనీశ్వరుడు ఆగ్రహాన్ని ఎదుర్కోకూడదను కుంటే.. కొన్ని ముఖ్యమైన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇలా చేయడం వల్ల జీవితంలో వచ్చే కొన్ని సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. హిందూ మతంలో వారంలో ఒకొక్క రోజు ఒకొక్క దేవుడికి అంకితం చేశారు. శనివారం సూర్య భగవానుడి కుమారుడు శనీ శ్వరుడు రోజుగా పరిగణించబడుతుంది. శనీశ్వ రుడు కర్మలను అనుసరించి శిక్షలను ఇచ్చే న్యాయ దేవుడు అని చెబుతారు. శని దేవుడు కర్మ ఆధారిత గ్రహం. అయితే శనీశ్వరుడు అనుగ్రహం కొన్ని పనులు చేయడం వలన కలిగితే.. అంటే కష్టపడి పనిచేసి వ్యక్తుల పట్ల, పేదలకు సహాయం చేవారి పట్ల శనీశ్వరుడు అనుగ్రహం చూపిస్తాడు. అదే సమయంలో ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసా రంగా ప్రవర్తిస్తే.. శని దేవుడు కూడా అతన్ని శిక్షిస్తాడు. ముఖ్యంగా శనివారం రోజున కొన్ని పనులు చేస్తే శనీశ్వరుడికి కోపం వస్తుంది.. అటువంటి వ్యక్తుల జీవితంలో కష్టాలను కల్పిస్తాడు. ఈ రోజు శనివారం రోజున పొరపాటున కూడా చేయకూడని పనులు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

### గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించవద్దు

హిందూ మత గ్రంథాలలో శనివారం గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించడం నిషేధించబడింది. శనివారం గడ్డం, జుట్టు, గోళ్లు కత్తిరించుకుంటే శని దేవుడు కోపగించుకుంటాడని నమ్మకం. శనివారం ఈ పని ఎవరు చేసినా, శనీశ్వరుడు వారిని ఇబ్బంది పెడతాడు.

### కూతురిని అత్తమామల ఇంటికి పంపకండి.

శనివారం నాడు తల్లిదండ్రులు తమ కూతురిని అత్తారింటికి పంపకూడదని నమ్ముతారు. శనివారం రోజున కూతురును అత్తమామల ఇంటికి పంపితే..ఆమె వైవాహిక జీవితం బాగా ఉండదని..భార్యాభర్తలు మధ్య వివాదాలు ఏర్పడి విడిపోవడానికి దారితీస్తుందని అంటారు.

# అంజీర్ పాలను రోజూ తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను నేరుగా తినలేరు. కనుక వీటిని నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. అయితే ఇలా కూడా వద్దనుకునే వారు వీటిని పేస్ట్‌లా చేసి పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఇలా అంజీర్ కలిపిన పాలను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పాలు మనకు శక్తినిచ్చే సహజసిద్ధమైన డ్రింక్‌లా పనిచేస్తాయి. అంజీర్ పాలను తాగడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు. అంజీర్ పాలలో అనేక పోషకాలు సైతం ఉంటాయి.



### ఎముకలు, దంతాల ఆరోగ్యానికి..

అంజీర్ పాలలో క్యాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. అంజీర్ పాలను తాగడం వల్ల ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోజూ ఈ పాలను సేవిస్తుంటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అంజీర్ పాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ పాలలో లభిస్తాయి. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు ఈ పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

### జీర్ణ వ్యవస్థకు..

అంజీర్ పాలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో అజీర్తి ఉండదు. మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పాలను తాగడం వల్ల రోజూ సుఖ విరేచనం అవుతుంది. టాయిలెట్‌లో గంటల తరబడి గడపాల్సిన అవసరం ఉండదు. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. అంజీర్ పాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరా మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది.

### షుగర్ లెవల్స్ తగ్గేందుకు..

అంజీర్ పాలలో చక్కెర కలపకుండా తాగవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. పైగా ఈ పాల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అంటే ఈ పాలను తాగితే షుగర్ లెవల్స్ పెరగవు సరికదా ఈ పాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. కనుక డయాబెటిస్ ఉన్న వారికి ఈ పాలు ఎంతో మేలు చేస్తాయి. షుగర్ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు పొందవచ్చు. అధిక బరువు ఉన్నవారికి కూడా అంజీర్ పాలు మేలు చేస్తా యి. బరువు తగ్గేందుకు ఈ పాలు ఉపయో గపడతాయి. కొవ్వు తీసిన పాలలో అంజీర్‌ను వేసి మరిగించి తాగితే మంచిది. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఇలా అంజీర్‌ను పాలలో వేసి మరిగించి తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# ఖర్జూరాలు, నెయ్యిని కలిపి తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ పండ్లతో పలు రకాల డ్రింక్స్‌ను కూడా తయారు చేసి తాగుతుంటారు. అయితే ఖర్జూరాలను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ పండ్లను రోజూ 3 చొప్పున తీసుకుని నెయ్యిలో ఒక రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. ఖర్జూరాలను ఈ విధంగా తీసుకోవడం వల్ల పలు వ్యాధులు నయమవడమే కాదు, పోషణ కూడా లభిస్తుందని చెబుతున్నారు.

### హార్మోన్ సమస్యలకు..

ఖర్జూరాల్లో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటా యి. అలాగే నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు లు ఉంటాయి. అందువల్ల ఈ రెండింటిని కలిపి తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తు ంది. దీంతో యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పని చేస్తారు. ఎక్కువ సేపు ఉన్నా అలసట రాదు. ఎంత పని చేసినా అలసిపోకుండా ఉంటారు. నీరసం, నిస్సత్తువ దరి చేరవు. ఉదయం నిద్ర లేవగానే నీరసంగా ఉంటుందని భావించే వారు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచే సుకోవచ్చు. ఖర్జూర పండ్లలో ఉండే సహజసి ద్ధమైన చక్కెరలు హార్మోన్లను నియంత్రి స్తాయి. అందువ ల్ల హార్మోన్ సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నెయ్యి లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు హార్మోన్లు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో హార్మోన్ల సమస్యలు ఉన్నవారు ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.

### రక్తహీనత తగ్గుతుంది..


ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే శరీరం ఐరన్‌ను అధికంగా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఖర్జూరాలు, నెయ్యి మిశ్రమం మన చర్మానికి అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు కనబడవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ఖర్జూరాల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. వీటిని నెయ్యితో కలిపి తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఖర్జూరాలలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ శరీరానికి పోషకాలు అందేలా చూస్తుంది. నెయ్యితో కలిపి వీటిని తినడం వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. నెయ్యి సహజ సిద్ధమైన లాక్సేటివ్ గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. నెయ్యి, ఖర్జూరాల మిశ్రమం గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరాల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే బీపీ నియంత్రణలోకి వచ్చి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా ఈ రెండింటి మిశ్రమంతో ఎన్నో లాభాలు కలుగుతాయివీ

# ఇంద్రాది దేవతల దుస్థితిని చూసిన ఇతర దేవతలు ఏం చేశారంటే.

పారిజాత పువ్వులను కోస్తూ ఇంద్రాది దేవతలంతా శ్రీహరి నిర్మాల్యాన్ని తొక్కి కుంటివారుగా మారిన కథ గురించి తెలుసుకున్నాం కదా. వారంతా తమ వాహనాలు సైతం కదలకపోవడంతో స్వర్గానికి పోలేక అక్కడే ఉండిపోయారు. ఇంతలో సత్రజిత్తు పుష్పవాటికకు వచ్చాడు. అక్కడ కుంటివారై కదల్లేని స్థితిలో ఉన్న ఇంద్రాది దేవతలను చూసి ఆశ్చర్యపోయాడు. మీరు కేవలం పారిజాత పూల కోసం వచ్చి ఇటువంటి దురవస్థకు లోనవడం ఆశ్చర్యంగా ఉందనడంతో దేవతలంతా సిగ్గుతో తలవంచుకున్నారు. ఇక తాను చేసేదేమి లేక సత్రజిత్తు తన కుటీరానికి వెళ్లిపోయాడు. కానీ దేవతలు మాత్రం ఆకలికి అలమటిస్తూ కుంటివాళ్లుగా మరి నరకయాతన పడసాగారు. ఇలాగే ఒక్కరోజు కాదు.. 10 రోజులు గడిచింది. ఆహారం లేక దేవతలు క్రుంగి కృశించి మూర్ఛపోయారు. అప్పుడు దేవతలకు కలిగిన ఈ దురవస్థను చింతించిన సత్వజిత్తు పారిజాత వృక్షం దగ్గరకు వెళ్లాడు. దాని కింద ఉన్న విష్ణు నిర్మాల్యాన్ని శుభ్రంగా తుడిచాడు. అనంతరం దేవతల దురావస్థను తొలగించడం కోసం తన భార్యతో కలిసి ఉపవాసం చేసాడు. స్వర్గంలో మిగిలిన దేవతలంతా ఇద్రాది దేవతలను వెదుకుతూ భూలోకానికి వచ్చారు. సత్వజిత్తు పుష్పవాటికకు వచ్చి ఇంద్రాది దేవతల దువస్థను చూసి ఆగ్రహంతో పారిజాత వృక్షాన్ని పెకలించారు. కానీ ఎంత బలం ఉపయోగించి నా పారిజాత వృక్షాన్ని మాత్రం కదపలేక పోయారు. ఆ తరువాత ఏం జరిగిందో తదుపరి కథనంలో తెలుసుకుందాం.



నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
అక్టోబర్ 05, 2025


# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు జట్టు ఎంపిక

- తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ
- కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు అవకాశం



రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం. **ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు** వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్. **టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన

- అందుకే గెలిచాం: మహమ్మద్ సిరాజ్



బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చడంతోనే వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో సునాయస విజయాన్నందుకున్నామని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్(4/40, 3/31) ఏడు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. జట్టులో ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకొని ఆడారని తెలిపాడు.ఈ మ్యాచ్ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాం. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ చాలా స్లోగా ఉంది. బంతి బ్యాట్‌పైకి అస్సలు రాలేదు. అందుకే ఇక్కడ మూడు వికెట్లు తీసినా.. ఐదు వికెట్లు పడగొట్టిన ఫీలింగ్ కలిగింది. భారత్‌లో రెండో ఇన్నింగ్స్‌లో నేను వికెట్ తీయడం ఇదే తొలిసారి అని నాకు నిజంగా తెలియదు. ఇది చాలా ప్రత్యేకమైన అనుభూతి.మా బ్యాటింగ్ అద్భుతంగా సాగింది. ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకొని ఆడారు. ఇంగ్లండ్ పర్యట నుంచి కేఎల్ రాహుల్ పరుగులు చేస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ కూడా బాగా ఆడుతున్నాడు. మిగతా బ్యాటర్లు కూడా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన చేశారు.' సిరాజ్ చెప్పుకొచ్చాడు.

# రవీంద్ర జడేజా అరుదైన ఘనత

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో భారత జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ధోనిని అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో.. నాలుగో సిక్సర్ కొట్టిన తర్వాత రవీంద్ర జడేజా ఈ ఘనత అందుకున్నాడు. ధోని 90 టెస్టుల్లో 144 ఇన్నింగ్స్‌ల్లో 78 సిక్సర్లు కొట్టగా.. జడేజా 86 మ్యాచ్‌ల్లో 129 ఇన్నింగ్స్‌ల్లో 79 సిక్సర్లు బాదాడు. టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు రిషబ్ పంత్, సెహ్వాగ్ ల పేరిట ఉంది. పంత్ 47 మ్యాచ్‌ల్లో 82 ఇన్నింగ్స్‌ల్లో 90 సిక్సర్లు కొట్టాడు. సెహ్వాగ్ 103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు బాదాడు. ఆ తరువాత రోహిత్ శర్మ మాత్రమే జడేజా కన్నా ముందు ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌ల్లో 162 పరుగులకు ఆలౌటైంది. ఆ తరువాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు టీ విరామ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68 నాటౌట్), రవీంద్ర జడేజా (50) క్రీజులో ఉన్నారు. టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు: 1. రిషబ్ పంత్ - 47 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు 2. వీరేంద్ర సెహ్వాగ్ - 103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు 3. రోహిత్ శర్మ - 67 మ్యాచ్‌ల్లో 88 సిక్సర్లు 4. రవీంద్ర జడేజా - 86 మ్యాచ్‌ల్లో 79 సిక్సర్లు



# అహ్మదాబాద్ బాద్‌షా భారత్

- తొలి టెస్టులో భారత్ ఘన విజయం
- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం
- మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు



అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది. టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లెర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104 నాటౌట్) సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్(2/90) రెండు వికెట్లు తీయగా.. జైడన్ సీల్స్, వారికన్, పిర్ తలో వికెట్ తీసారు. మరోవైపు దీంతో ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం భారత్ తొలుత జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. ఈ టూర్‌లో సమష్టిగా రాణించిన భారత్, 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. ఇందులో రెండిట్లో భారత్ నెగ్గగా, మరో రెండు మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక స్వదేశంలో విండీస్‌తో టెస్టు సిరీస్‌ను ఘనంగా ఆరంభించింది. తొలి మ్యాచ్‌లో నెగ్గి 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ విజయంతో భారత్ ప్రస్తుత డబ్ల్యూటీసీలో మూడో విజయం నమోదు చేసింది. దీంతో భారత్ ప్రస్తుతం 55.56 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడింట మూడు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో టాప్‌లో ఉండగా, శ్రీలంక 66.66 రెండో ప్లేస్‌లో ఉంది.

# ఆస్ట్రేలియాతో రెండో అనధికార వన్డేలో భారత జట్టు ఓటమి



ఆస్ట్రేలియాతో రెండో అనధికార వన్డేలో భారత జట్టు ఓటమిపాలైంది. ఆసియా కప్ ఫామ్‌ను కొనసాగిస్తూ తిలక్ వర్మ(122 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో) అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ టీమిండియాకు ఓటమి తప్పలేదు. తిలక్ వర్మతో పాటు రియాన్ పరాగ్ (54 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 58) రాణించినా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 45.5 ఓవర్లలో 246 పరుగులకు కుప్పకూలింది.ఓపెనర్లు ప్రభ్‌సిమ్రాన్ సింగ్(1), అభిషేక్ శర్మ(0)తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో జాక్ ఎడ్వర్డ్స్(4/56) నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. విల్ సదర్లాండ్(2/25), తన్వీర సంఘా(2/69) రెండేసి వికెట్లు పడగొట్టారు.అయితే ఆస్ట్రేలియా బ్యాటింగ్ సమయంలో వర్షం అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఓవర్లను 25కి కుదించి లక్ష్యాన్ని 160 పరుగులుగా నిర్ణయించారు. మెకంజీ హార్వే(49 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 70 నాటౌట్), కూపర్ కనోలి(31 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో ఆసీస్-ఏ 16.4 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి విజయాన్నం దుకుంది. భారత బౌలర్లలో నిశాంత్ సింధుకు ఒక వికెట్ దక్కింది. మూడు వన్డేల అనధికార సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఆఖరి వన్డే ఆదివారం జరగనుంది. ఆసియా కప్ 2025 ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చి సూపర్ ఫామ్‌లో ఉన్న తిలక్ వర్మ ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఎంపికవ్వనున్నాడు. మూడు వన్డేలు, ఐదు టీ20ల కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు సంబంధించిన జట్లను భారత సెలెక్షన్ కమిటీ అజిత్ అగార్కర్ నేడు(శనివారం) ప్రకటించే అవకాశం ఉంది.

# స్పిన్నర్ల సమన్వయం వల్లే విజయం

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

నాణ్యమైన స్పిన్నర్లను సమన్వయం చేయడం తలనొప్పేనని, కానీ వారి వల్లే విజయం దక్కిందని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఎక్కువ బౌలింగ్ ఆప్షన్ ఉండటం మంచేదనని అభిప్రాయపడ్డాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. సమష్టి ప్రదర్శనతో ఈ విజయం దక్కిందని చెప్పాడు.'మేం వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో టాస్ ఓడిపోయాం. కానీ మేం విజయాలు సాధిస్తున్నంత వరకు టాస్ ఓడిపోవడం పెద్ద విషయమే కాదు. మాకు ఇది ఒక పర్ఫెక్ట్ గేమ్. అందుకే ఈ విజయం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. నిజాయితీగా చెప్పాలంటే.. ఇది మాకు అద్భుతమైన మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ముగ్గురు శతకాలు సాధించారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో మేం అద్భుతంగా ఫీల్డింగ్ చేశాం. మాకు ఎలాంటి ఫిర్యాదులు లేవు.మంచి ఆరంభం లభిస్తే బ్యాటింగ్ చేయడానికి ఇది మంచి వికెట్. జైస్వాల్, నేను మంచి ఆరంభమే అందుకున్నాం కానీ పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాం. కానీ ఇతర బ్యాటర్లు భారీ స్కోర్లు చేశారు. వారి ఆట పట్ల సంతోషంగా ఉంది. జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నప్పుడు రొటేట్ చేయడం కష్టం. కానీ ఎక్కువ బౌలింగ్ ఆప్షన్లు ఉండటం మంచిది. కానీ బౌలర్లను సమన్వయం చేయడం కాస్త కష్టమే. భారత జట్టులో ఆడటం సరదాగా ఉంటుంది. జట్టు కోసం ఎప్పుడూ ఎవరో ఒకరు సిద్ధంగా ఉంటారు. ఇది యువ జట్టు.. అద్భుతమైన ప్రదర్శనతో గొప్ప విజయం సాధించారు. కెప్టెన్‌గా నేను చాలా నేర్చుకున్నాను.



ఆదివారం,
అక్టోబర్ 05, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# చూపులతోనే హృదయాలు దోచుకుంటున్న అనుపమ!



అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్యకాలంలో ఏం చేసినా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తోంది. టిల్లు స్క్వేర్ మూవీతో తన రూట్ మార్చిన ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్స్, వరుస సినిమాలతో ఊపు మీద ఉంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్స్టా ఫోటోలతో మరోసారి స్పెషల్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. తాజాగా ఎల్లో కలర్ క్రాప్ టాప్ లో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో గోల్డెన్ కలర్ టాప్ ఎల్లో కలర్ బాటమ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. స్లీవ్ లెస్ గోల్డెన్ కలర్ టాప్ లో తళుక్కుమని మెరిసిపోతుంది.. అంతేకాదు చెవులకు పెద్ద చెవి దుద్దులను పెట్టి తన లుక్ లో చెవి దుద్దులనే హైలెట్ చేసింది. రింగుల జుట్టుతో మత్తెక్కించే కళ్ళతో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ హాట్ ఫోటోలను చూస్తే ఎవరైనా సరే అనుపమ అందానికి ఫిదా అవ్వాల్సిందే. అలా ఫోటోలతో కుర్రకారు గుండెల్లో మంట పెట్టిన అనుపమ పరమేశ్వరన్ ఇలాంటి ఫోటోల వల్లే సోషల్ మీడియాలో మరింత ఫేమస్ అవుతుంది. ముఖ్యంగా ఈ హీరోయిన్ ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో సాంప్రదాయమైన లుక్ తో అందరినీ కట్టిపడేసింది. కానీ రాను రాను అందరిలాగే ఈ హీరోయిన్ కూడా తయారైంది అనేలా కొన్ని విమర్శలు ఎదుర్కుంది. ఎందుకంటే సినిమాల్లోకి వచ్చినా కొత్తలో అనుపమ పరమేశ్వరన్ ఒక్క సినిమాలో కూడా బోల్డ్ పాత్రలో నటించలేదు. పొట్టి బట్టలు వేసుకోలేదు. కానీ రౌడీ బాయ్స్ సినిమాతో రూట్ మార్చేసింది. ఈ సినిమాలో కాస్త బోల్డ్ గా నటించడంతోపాటు రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ హీరోయిన్ ని ఇలాంటి పాత్రలో కూడా తీసుకోవచ్చని దర్శక నిర్మాతలకు ఓ క్లారిటీ వచ్చింది. డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం పూర్తి బోల్డ్ గా కనిపించింది. పొట్టి పొట్టి బట్టలు వేయడంతో పాటు లిప్ లాక్ లతో రెచ్చిపోయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే అప్పటివరకు ఈ హీరోయిన్ ని అభిమానించిన అభిమానులు కూడా ఇదేంటి ఈ హీరోయిన్ ఇలా మారిపోయింది అని నోరెళ్లబెట్టి టిల్లు స్క్వేర్ సినిమాలో ఆమె పర్ఫామెన్స్ ను చూసి షాక్ అయిపోయారు. అయితే అలాంటి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ సినిమా తర్వాత బోల్డ్ పాత్రలకు కూడా ఓకే చెప్పి మరిన్ని అవకాశాలు అందుకుంటుంది.అలా ఈ హీరోయిన్ టిల్లు స్క్వేర్ మూవీ తర్వాత పరదా అనే లేడీ ఓరియంటెడ్ మూవీ తో వచ్చింది. పరదా అనే డిఫరెంట్ కాన్సెప్ట్ ఉన్న మూవీని ఎంచుకొని సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి ఈ సినిమాలో చూపించగా.. అందులో అద్భుతంగా నటించింది. కానీ ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. ఆ తర్వాత వెంటనే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కిష్కింధపురి అనే మూవీ తో వచ్చి దెయ్యం పాత్రలో అందర్నీ భయపెట్టేసింది. అలా వరుస సినిమాలు చేస్తూ సౌత్ ఇండస్ట్రీలో బిజీ బిజీగా ఉంటున్న ఈ హీరోయిన్ చేతిలో ప్రస్తుతం ఎల్ క్లాసికో,ది పెట్ డిటెక్టివ్ అనే మలయాళ సినిమాలతో పాటు తెలుగులో భోగి, తమిళంలో బైసన్ అనే సినిమాలు ఉన్నాయి.




# క్లైమాక్స్ ను మించిన ప్రీ క్లైమాక్స్

సాధారణంగా ఏ సినిమాలో నైనా ప్రీ క్లైమాక్స్ దగ్గర నుంచి కథ మరింత వేగాన్ని పుంజుకుంటుంది .. అనూహ్యమైన మలుపులు తీసుకుంటుంది. ఇక్కడి నుంచి కథ మరింత పట్టుగా .. పకడ్బందీగా నడుస్తూ ఉంటుంది. అందువలన ప్రేక్షకులు మరింత శ్రద్ధపెట్టి అలా కథను ఫాలో అవుతూ ఉంటారు. క్లైమాక్స్ లో కథ అనేక విశేషాలు .. విన్యాసాలు చేస్తూ చివరికి ప్రేక్షకులకు సంతృప్తిని కలిగిస్తూ ముగుస్తుంది. కథ ఎంత గొప్పగా మొదలైన దాని సక్సెస్ ముగింపు పైనే ఆధారపడి ఉంటుంది.అయితే కథ ఏదైనా ప్రీ క్లైమాక్స్ కి మించి క్లైమాక్స్ ఉండవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో క్లైమాక్స్ కంటే ప్రీ క్లైమాక్స్ హెవీగా అనిపిస్తుంది. క్లైమాక్స్ కంటే కూడా ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ఇంపాక్ట్ ను చూపిస్తుంది. అలాంటి అరుదైన ఒక సన్నివేశం మనకి 'కాంతార: చాప్టర్ 1'లో కనిపిస్తుంది. ఈ సినిమా ప్రీ క్లైమాక్స్ లో రాజుకీ .. హీరోకి మధ్య అడవిలో చోటుచేసుకునే సన్నివేశం సినిమా మొత్తానికి హైలైట్ గా నిలుస్తుంది. దేవుడు ఆవేశించినట్టుగా హీరో చేసే హడావిడి ఆడియన్స్ తో ఔరా అనిపిస్తుంది.

ఈ సీన్ చూస్తున్నంత సేపు ఇదే క్లైమాక్స్ సీనేమో అనిపిస్తుంది. ఇహ జరిగిన తరువాత ఓంకార్ ఏం ఉంటుందనే ఆలోచన కలుగుతుంది. అయితే క్లైమాక్స్ నుకూడా బాగానే డిజైన్ చేశారు .. గ్రాఫిక్స్ తో హడావిడి చేశారుగానీ, ఆడియన్స్ పై ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. క్లైమాక్స్ కంటే ఎక్కువ మార్కులను కొట్టేస్తుంది. ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలలో క్లైమాక్స్ కంటే, ఎక్కువ ఇంపాక్ట్ చూపించిన ప్రీ క్లైమాక్స్ కలిగినదిగా 'కాంతార: చాప్టర్ 1' కనిపిస్తుందని చెప్పచ్చు.

# 'ది రాజా సాబ్' డబ్బింగ్ ప్రారంభం.. సంక్రాంతికి రావడం పక్కా!



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, విలక్షణ దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ది రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి చిత్ర బృందం ఒక కీలక అప్‌డేట్‌ను పంచుకుంది. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో భాగంగా తాజాగా డబ్బింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సినిమా పనుల్లో వేగం పెంచారు. ఇందులో భాగంగానే డబ్బింగ్ పనులు మొదలుపెట్టారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిన విషయం తెలిసిందే.ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు బొమ్మన్ ఇరానీ, సప్తగిరి, వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీను తదితరులు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# వరుస ఫ్లాప్స్ .. శ్రీదేవి కూతురిని టాలీవుడే కాపాడాలి?



గత కొన్ని రోజులుగా జాన్వీకపూర్ వరుస డిజాస్టర్లు మూటగట్టుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్లో ఇటీవల 'పరమ్ సుందరి' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో భారీ డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఆ తర్వాత 'హొమ్ బౌండ్' అంటూ మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సరైన ప్రమోషన్స్ లేకపోవడం వల్లే ఈ చిత్రం విడుదల అయిన విషయం కూడా చాలామందికి తెలియదు అని చెప్పాలి. అలా ఈ సినిమా మొదటి రోజు కేవలం 30 లక్షలు మాత్రమే వసూలు చేసి డిజాస్టర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా ఆస్కార్ ప్రదర్శనకు ఎంపికైన విషయం తెలిసిందే. % ఇదిలా ఉండగా మరొకవైపు కరణ్ జోహార్ నిర్మాణంలో వచ్చిన 'సన్నీ సంస్కారికీ తులసీ కుమారి' సినిమాలో కూడా నటించింది. వరుణ్ ధావన్ హీరోగా నటించారు.. భారీ అంచనాల మధ్య పెద్ద ఎత్తున ప్రమోషన్స్ తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అక్టోబర్ 2న విడుదలైన ఈ సినిమా కథ రొటీన్ కథ కావడంతో ప్రేక్షకులు దీనిని ఆదరించలేకపోతున్నారు. ఇలా వరుసగా బాలీవుడ్ లో మూడు చిత్రాలు చేస్తే మూడు చిత్రాలు కూడా డిజాస్టర్ కావడం ఆశ్చర్యంగా మారింది. అయితే ప్రస్తుతం అమ్మడి చూపు టాలీవుడ్ పైనే పడింది అని చెప్పడంలో సందేహం లేదు. విషయంలోకి వెళ్తే.. గత ఏడాది కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా వచ్చిన చిత్రం దేవర. ఈ సినిమా ద్వారానే తెలుగు ప్రేక్షకులను పలకరించింది జాన్వీ కపూర్. పైగా ఇది ఈమెకు తొలి తెలుగు సినిమానే అయినా ఈ సినిమా మంచి సక్సెస్ అందించింది. ఇప్పుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాలో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. దీనికి తోడు నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో కూడా జాన్వీ కపూర్ నటిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ ఆశలన్నీ కూడా టాలీవుడ్ పైనే ఉన్నాయని చెప్పాలి.ఎందుకంటే కొంతకాలంగా బాలీవుడ్ పైనే ఆశలు పెంచుకున్న ఈ ముద్దుగుమ్మకు అక్కడ కనీసం ఒక్క సినిమా కూడా మంచి విజయాన్ని అందించలేకపోయింది. దీంతో ఇప్పుడు ఈమె కెరియర్ ముందుకు సాగాలి అంటే ఈమెను టాలీవుడ్ సినీ పరిశ్రమ మాత్రమే కాపాడాలి అంటూ జాన్వీ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.

# శింబు కోసం రూటు మార్చిన వెట్రిమారన్



ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు మంచి క్రేజ్ ఉంటుంది. ఆ క్రేజ్ ఎంతలా ఉంటుందంటే వారిద్దరి కలయికలో సినిమా వస్తుందంటే ఆ సినిమా కచ్చితంగా అంచనాలకు మించి ఉంటుందని ఆడియన్స్ అనుకునేలా. ఈ నేపథ్యంలోనే వారి కలయికలో వచ్చే సినిమాలకు మంచి హైప్ ఏర్పడుతూ ఉంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ ఇప్పుడు బ్రేక్ అవుతున్నట్టు తెలుస్తోంది. వెట్రిమారన్ దర్శకత్వంలో శింబు సినిమా ఇక అసలు విషయానికొస్తే, కోలీవుడ్ ఇండస్ట్రీలో మాస్, కంటెంట్ కలిపి చూపించగల డైరెక్టర్ ఎవరంటే అందరూ చెప్పే మొదటి పేరు వెట్రిమారన్. ఆడుకలాం, వడా చెన్నై, అసురన్ లాంటి సినిమాలతో డైరెక్టర్ గా ఆయన వేసి ముద్ర అలాంటిది. రీసెంట్ గా తన ప్రొడక్షన్ కంపెనీని మూసేస్తున్నట్టు అనౌన్స్ చేసి అందరికీ షాకిచ్చిన వెట్రిమారన్ ప్రస్తుతం శింబు తో చేస్తున్న సినిమాపైనే తన ఫోకస్ ను పెట్టారు. ఎక్కువగా జీవీతో సినిమాలు చేసిన వెట్రిమారన్ శింబు స్టైల్, వెట్రిమారన్ రియలిస్టిక్ మేకింగ్ ఎలా ఉంటుందో అని ఆడియన్స్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే వెట్రిమారన్ సినిమాల సక్సెస్ లో మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ పాత్ర కూడా ఎంతో కీలకం. వెట్రిమారన్ సినిమాలకు ఎక్కువగా ఆయనే సంగీతం అందించడంతో ఇప్పుడు

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'మిరాయ్'..



తేజా సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిరాయ్'. ఫాంటసీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అయింది. తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలను దక్కించుకొని అమరత్వం సాధించి ప్రపంచాన్ని జయించాలనుకునే ఓ దుష్టశక్తిని, హీరో ఎలా అంతం చేస్తాడనే కథాంశంతో ఈ సినిమా రూపొందింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ప్రేక్షకులకు మరింత చేరువ కానుంది. ఈ సినిమా త్వరలోనే ఒటిటిలో సందడి చేయనుంది.ప్రముఖ ఒటిటి సంస్థ జియో హాట్‌స్టార్‌లో మిరాయ్ అక్టోబర్ 10వ తేదీ నుంచి

Published by goli sammi reddy, Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: pittala ravinder. RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com